Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699


# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU


ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 250 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

ఆదివారం, 17 - 5 - 2026


94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

# పెట్టుబడులతో ఉత్తరాంధ్రకే వలసలు

## - మూడేళ్లలో నేరడి బ్యారేజ్ పూర్తి - స్వచ్ఛాంధ్ర కోసం ఆపరేషన్ క్లీన్ స్వీప్ - స్వచ్ఛ పథంతో రహదారుల శుభ్రం
## - స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు - జిల్లాలోనూ 4 వాహనాల కాన్వాయ్‌తో సీఎం ప్రయాణం








**నరసన్నపేట, (రాజధాని వార్తలు):** గొడ్డలి పార్టీతో ఉత్తరాంధ్ర అభివృద్ధిపై వేటు పడిందని, ప్రజా ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర నుంచి వలసలు వెళ్లకుండా ఉత్తరాంధ్రకే వలసలు వచ్చేలా సంకల్పం తీసుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమ కోస్తా జిల్లాల అభ్యర్థులు అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రోజుకు ఓ డ్రామాతో వచ్చే వారితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మళ్లీ రాష్ట్రంలో వైకుంఠపాళి వద్దని హెచ్చరించారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలోని తామ్రపల్లిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజా వేదిక సభలో పాల్గొని ముఖ్యమంత్రి ప్రసంగించారు. “రాష్ట్రం పరిశుభ్రంగా ఉండాలనే సంకల్పంతోనే స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టాం. స్వచ్ఛపథం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ అర్బన్ ప్రాంతాల్లోని రహదారులను శుభ్రపరిచేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ప్రతినెలా ఒకటో తేదీన పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొని అర్హులకు స్వయంగా పింఛన్లు అందించడం ద్వారా ఎంతో ఆనందం కలుగుతోంది. పేదరికం లేని సమాజం, ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. పిల్లలే సంపద అని పిలుపునిస్తున్నాను. అందుకే మూడు, నాలుగో సంతానానికి ప్రోత్సాహకం అందించేలా నిర్ణయం తీసుకుంటున్నాం. మూడో సంతానానికి 30 వేలు, నాలుగో సంతానానికి 40 వేలు ప్రోత్సాహకం ఇస్తాం. అంగన్వాడీలను బలోపేతం చేస్తున్నాం. తల్లికి వందనం కింద రూ. 15 వేలు ఆర్థిక సాయం చేస్తున్నాం. రీ సర్వే ద్వారా భూముల రికార్డులు ప్రక్షాళన చేస్తున్నాం. ఎవరూ ట్యాంపరింగ్ చేసే అవకాశం లేకుండా ఆధునిక టెక్నాలజీని వినియోగించి పట్టదారు పాస్ పుస్తకాలను ముద్రించి అందిస్తున్నాం. 2027 మార్చి నాటికి రాష్ట్రంలో ఎక్కడా భూ తగాదాలు లేకుండా చేసే బాధ్యత తీసుకుంటామని” ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**సగర్వంగా స్వచ్ఛత వైపు అడుగులు**

“17 నెలలుగా మనం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించుకుంటున్నాం. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేస్తున్నాం. పరిసరాలు, పరిశుభ్రత విషయంలో మార్పు కనిపిస్తోంది. మన ఆలోచనలు స్వచ్ఛంగా ఉంటే మన అలవాట్లు మారుతాయి. అలవాట్లు మారితే సమాజం మారుతుంది. సమాజం మారితేనే స్వచ్ఛాంధ్ర సాకారం అవుతుంది. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రస్తుతం మన తలసరి ఆదాయం రూ. 3 లక్షలు. దీన్ని రాబోయే 22 ఏళ్లలో రూ. 54 లక్షలు చేయాలనే దిశగా ముందుకెళుతున్నాం. పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు పీ4 తీసుకొచ్చాం. పైన ఉండే 10 శాతం మంది కింద ఉండే 20 శాతం మందిని ఆర్థికంగా పైకి తీసుకు రావాలి. 2047 నాటికి మనదేశం ప్రపంచంలోనే నెంబర్ వన్ గా నిలుస్తుంది. ఆ దిశగా ప్రధాని మోదీ ముందుకెళ్తున్నారని” సీఎం చంద్రబాబు అన్నారు.

**జూన్ నాటికి 100 శాతం చెత్త శుభ్రం**

“ప్రజా ప్రభుత్వం వచ్చాక 86 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్ క్లియర్ చేశాం. ఈ 23 నెలల్లో 121 లక్షల టన్నుల చెత్త తొలగించాం. జూన్ కల్లా వంద శాతం పూర్తవుతుంది. డోర్ టు డోర్ కలెక్షన్ ద్వారా ప్రతీ రోజూ పట్టణాల్లో 7,527 టన్నులు, గ్రామాల్లో 1,430 టన్నుల చెత్తను సేకరిస్తున్నాం. రూ. 1,254 కోట్లతో 6 వేస్ట్ టూ ఎనర్జీ ప్రాజెక్టులు 6 సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. చెత్త ప్రాసెసింగ్ కోసం రూ. 603 కోట్లతో 107 ఇంటిగ్రేటెడ్ ప్లాంట్లు సిద్ధం చేస్తున్నాం. ఇవి అక్టోబర్ నాటికి అందుబాటులోకి వస్తే డంపింగ్ యార్డ్ అనేదే ఉండదు. నెట్ జీరో క్యాంపస్‌లో భాగంగా (మిగతా 2వ పేజీలో)




# రైతులకు గుడ్ న్యూస్.. మే 26న కేరళను తాకనున్న రుతుపవనాలు


**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** దేశవ్యాప్తంగా రైతులు ఎదురు చూస్తున్న నైరుతి రుతుపవనాల రాకపై వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది. సాధారణంగా మే 26 ప్రాంతంలో కేరళను తాకే నైరుతి రుతుపవనాలు ఈసారి నాలుగు రోజుల ముందుగానో లేదా నాలుగు రోజుల ఆలస్యంగానో కేరళలో ప్రవేశించే అవకాశముందని ఐఎండీ అధికారులు తెలిపారు. ఇప్పటికే రుతుపవనాలు అండమాన్ ప్రాంతంలోకి ప్రవేశించగా, క్రమంగా




మరిన్ని ప్రాంతాలకు విస్తరించే పరిస్థితులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. వచ్చే మూడు నుంచి నాలుగు రోజుల్లో ఆగ్నేయ అరేబియా సముద్రం, నైరుతి మరియు ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ దీవులు, అండమాన్ సముద్ర ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాలు మరింత బలపడే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. అలాగే తూర్పు మధ్య బంగాళా ఖాతంలోని కొన్ని ప్రాంతాల్లోకి కూడా రుతుపవనాలు విస్తరించే సూచనలు ఉన్నట్లు తెలిపింది. ఇక మరోవైపు పశ్చిమ, మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం ప్రభావం కొనసాగుతూనే ఉంది.

దీనికి తోడు ఉత్తర తమిళనాడు ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడటం వల్ల అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ వాతావరణ పరిస్థి తుల ప్రభావంతో తమిళనాడులో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉండగా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మాత్రం ఎక్కువ ప్రాంతాల్లో పొడి వాతావరణమే కొనసాగనుందని వాతావరణ శాఖ తెలిపింది. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఒకటి నుంచి రెండు డిగ్రీలు అధికంగా నమోదయ్యే అవకాశం ఉందని, కొన్ని ప్రాంతాల్లో మూడు డిగ్రీల వరకు పెరిగే అవకా శముందని హెచ్చరించింది. అయితే అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన చిరు జల్లులు పడే అవకాశం కూడా ఉం దని అధికారులు సూచించారు. పెరుగుతున్న ఎండలు, ఉక్కపోత నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లవద్దని వైద్యులు సూచిస్తు న్నారు. మరోవైపు రైతులు మాత్రం నైరుతి రుతుపవనాల రాకపై ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈసారి వర్షాలు సాధారణంగా నమోదైతే ఖరీఫ్ సాగుకు ఊతమిస్తాయని వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ‘జన్ జీ’ కౌంటర్



తీసేసిన మనిషి కాలితో
బీభత్సం సృష్టించెను శునకం
ప్రభుత్వ వైద్యశాలలంటేనే
నిలువెత్తు నిర్లక్ష్యపు నరకం

తెలుగు టీవీ చానెళ్ళు
తెలివిమీరిపోతున్నవి
‘పార్టీ’ మైకుల కన్నా మిన్నగా
ప్రవచనాలు పల్కుతున్నవి

-కలిమిశ్రీ

# కుటుంబం అవార్డు ప్రదానోత్సవం







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రపంచంలో కుటుంబ వ్యవస్థ ఎంతో పురాతనమైనదని సినీ రచయిత శ్రీరామ్ చౌదరి పేర్కొ న్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభ నందు అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం సందర్భంగా కుటుంబం అవార్డు ప్రదానం, కవి సమ్మేళనం, సాంస్కృతిక ప్రదర్శనలు ఘనంగా జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో అతిధులు మాట్లాడారు. వాకర్స్ క్లబ్ జిల్లా 301 గవర్నర్ డాక్టర్ బి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబం అనేది అతి ముఖ్యమైనది. కుటుంబానికి ఎంతో ప్రాధాన్యత కలిగిఉన్నదని, ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న మురళీమోహన్ రాజును అభినందించారు. అనం తరం కుటుంబం అవార్డు గ్రహీతలు దుబ్బా భాస్కర్ రావు, లయన్ డాక్టర్ ఎస్. రామచంద్రరావు, డాక్టర్ ఎమ్.మధుసూదన్ రావు, లిక్కి అనురుద్రా రెడ్డి, కోకిల సుజాత, ఆలియా భాను, మంజుల కుటుంబ సమేతంగా అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేవారత్న వడ్లకొండ వెంకట్రావు లయన్ నిర్మలా ప్రభాకర్, లయన్ డాక్టర్ ఎస్.రామచంద్రరావు, డాక్టర్ రాధ కుసుమ, కె.మురళీమోహన్ రాజు, కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మర్రి, రావి ఆకుపై డాక్టర్ కె.ఎన్.ప్రసాద్ సూక్ష్మ చిత్రాలు...సోమా

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్డు హార్ట్ ఫుల్ నెస్ సెంటర్ గౌతమ్ శ్రీ రామచంద్ర మిషన్ ఆధ్యాత్మిక కేంద్రంలో ప్రిసెప్టరుగా డాక్టర్ కెఎన్.ప్రసాద్ ఆధ్యాత్మిక విధులను నిర్వర్తిస్తూ జిల్లాలోని అనేక పాఠశాలలందు కాలేజీల నందు ధ్యాత్మికపరమైన జ్ఞానం గురించి మెడిటేషన్ యొక్క ఆవశ్యకతను మాస్టర్ దాజి పర్యవేక్షణలో ఎంతో గొప్పగా అందరికీ మే డిటేషన్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రతి ఆదివారం ఆమంచర్లలోని సులోచన సదన్ ప్రాంగణంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ మరియు తన నివాస ప్రాంతమైన జాకీర్ హుస్సేన్ నగర్‌లోని నేతాజీ నగర్ నందు హాస్పిటల్ నెలకొల్పి ఆ ప్రాంతంలోని చుట్టూ ఉన్న పేదవాళ్లకు 30 రూపాయల ఫీజు తీసుకునే డాక్టర్‌గా అందరి ఆరోగ్య సంరక్షణను చూస్తూ ఒక గొప్ప పేరు ను సార్ధకం చేసుకున్న వారు ఆకస్మిక మరణం చెందడం ఎంతో బాధాకరం. ఈ సందర్భంగా మర్రి రావి ఆకులపై వారి సూక్ష్మ చిత్రాలను వాటర్ కలర్స్‌తో చిత్రించిన సూక్ష్మ చిత్రకారుడు తెలుగు పండిత్ సోమా పద్మారత్నం ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. వారి ఆత్మకు శాంతి కలిగి మన మాస్టర్ కృపాకటాక్షాలతో భగవంతునిలో లీనం అవ్వాలని రామ చంద్ర మిషన్ జోనల్ ఇంచార్జ్ ఎం జి బి మాల్ అధినేత గంగాధర్ మరియు ప్రశిక్షకులు వీరభద్రరావు రవి ఉమాదేవి ఆర్ వి కె ప్రసాద్ గంగా ప్రసాద్ హేమంత్ కుమార్ రెడ్డి రమేష్ వెంకట్ శ్రీధర్ సుధాకర్ చైతన్య మరియు మిషన్ అభ్యాసులందరూ డాక్టర్ కే ఎన్ ప్రసాద్‌కి నివాళులు అర్పించడం జరిగింది.



# కారుణ్య నియామకం ద్వారా ఇద్దరికి ఉద్యోగాలు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కారుణ్య నియామకం ద్వారా ఇద్దరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల శుక్రవారం తన చాంబర్లో నియామక ఉత్తర్వులను అందించారు. వైద్యారోగ్య శాఖలో ఏఎన్ఎం గ్రేడ్ 3 గా పనిచేస్తూ మృతి చెందిన సులోచనమ్మ కుమారుడు అఖిల్‌కు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌గా, వీఆర్వో గ్రేడ్-1 గా రెవెన్యూ శాఖలో పనిచేస్తూ మృతిచెందిన నాగేశ్వరావు కుమార్తె శోభకు ఎపిజిఎల్ఐ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా నియామక ఉత్తర్వులు అందించారు. విధుల పట్ల అంకితభావంతో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ్ కుమార్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

# 47వ డివిజన్‌లో వెలుగులు

## - స్ట్రీట్ లైట్ల సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని 47వ డివిజన్ పరిధిలో కాంతి తగ్గి మసకబారిన స్ట్రీట్ లైట్లకు తక్షణ మరమ్మతులు చేపట్టారు. డివిజన్ పరిధిలోని కామాటి వీధి వేలూరు దసయ్య సందు అయేషా మసీద్ దగ్గర, గురవయ్య సందు మరియు గిడ్డంగి వీధి బిర్యానీ సెంటర్ తదితర ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్లు పసుపు రంగులో వెలుగుతూ కాంతి తగ్గిపోవడంతో స్థానికులు ఇబ్బంది పడ్డారు. ఈ సమస్యను 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ మున్సిపల్ ఎలక్ట్రికల్ డీ.ఈ భాను దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా, ఎలక్ట్రికల్ సిబ్బంది ఆయా ప్రాంతాల్లోని స్ట్రీట్ లైట్లకు డ్రైవ్ షీట్స్ మార్చి మరమ్మతులు పూర్తి చేశారు. దీంతో వీధుల్లో పూర్తిస్థాయిలో వెలుతురు రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పెట్టుబడులతో ఉత్తరాంధ్రకే వలసలు

(మొదటి పేజీ తరువాయి)

హాస్టళ్ల నుంచి వ్యర్థాలు లేకుండా ప్రణాళిక చేశాం, ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి, కిచెన్ గార్డెన్స్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, కంపోస్టింగ్, వాటర్ టెస్ట్ కిట్స్, ముస్తాబు వంటివి అమలుచేస్తున్నాం. ప్రతీ నెలా 10, 20 తేదీల్లో ఈ-వ్యర్థాలు సేకరిస్తున్నాం. చెత్త సేకరణకు 200 ఈ-ఆటోలు వినియోగిస్తున్నాం. ఈ నెలాఖరుకల్లా కొత్తగా 5,000 పుష్ కార్ట్స్, 12,000 ట్రై సైకిళ్లు తెస్తాం. రాష్ట్రంలో ప్రస్తుతం 31.33 శాతం గ్రీన్ కవర్ ఉంది. 2030 నాటికి 37 శాతానికి, 2047 కల్లా 50 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 633 స్వచ్ఛ రథాలతో రోజుకు 125 టన్నుల పొడి చెత్త సేకరిస్తున్నాం. ఇప్పటికి 47 లక్షల కేజీల చెత్తను సేకరించి రూ.8 కోట్ల విలువైన నిత్యావసరాలు ఇచ్చారు. కొత్తగా గ్రీన్ షాప్స్ ను ప్రారంభించాం. ప్రజలే అక్కడికి వెళ్లి ప్లాస్టిక్, ఐరన్ వంటి వ్యర్థాలను ఇచ్చి... వస్తువులు పొందవచ్చు. వావ్ పేరుతో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. నెల్లూరు, అనకాపల్లి, చిత్తూరులలో సర్క్యులర్ ఎకానమీ పార్కులు నిర్మిస్తున్నాం. నేటి నుంచి 50 ప్లాస్టిక్ వ్యర్థ యూనిట్లు వస్తుండగా మరో 210 యూనిట్లు జూన్‌కి అందుబాటులోకి తెస్తామని" ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**రాష్ట్రానికి మరిన్ని అవార్డులు రావాలి**

"మన ఇల్లే కాదు. చుట్టూ ఉన్న పరిసరాలు, మన రహదారులను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. గతంలో నేను పాదయాత్ర చేసినప్పుడు గ్రామాలు, పట్టణాల్లో ఊరి చివర్లో ఎక్కడ చూసినా చెత్తా-చెదారం కనిపించేది. అప్పుడే రహదారులను పరిశుభ్రంగా మార్చాలని నిర్ణయించుకున్నాను. అందుకే స్వచ్ఛపథం పేరిట ఇప్పుడు కార్యక్రమం చేపడుతున్నాం. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో మురుగునీరు వ్యర్థాలు పొంగిపొర్లకుండా మ్యాజిక్ డ్రైన్లను నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను కూడా మనం వాడకుండా నిషేధం విధించుకోవాల్సిన అవసరం ఉంది. అత్యుత్తమ విధానాలను అనుసరించటం ద్వారా రాష్ట్రంలోని పంచాయితీలకు జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయి. కందులవారి పల్లె, చిత్తూరు జిల్లా, కాణిపాకం ఇలా వేర్వేరు పంచాయితీలు అత్యుత్తమ పనితీరు కనబరచడం ప్రభుత్వం చేస్తోన్న కృషికి దక్కిన ఫలితంగా భావిస్తున్నాను. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిర్వహించే ఈ శాఖలో జాతీయ స్థాయిలో 8 అవార్డులు వచ్చాయి. మరిన్ని అవార్డులను రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణాలు దక్కించుకోవాలని కోరుతున్నాను. ఇవాల్టి నుంచి ఆపరేషన్ క్లీన్ స్వీప్ రాష్ట్రంలో ప్రారంభం అవుతుంది. నెలరోజు పాటు ఈ ప్రత్యేక డ్రైవ్ చేపడతాం. నాలుగు వారాల పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలి. మున్సిపాలిటీలు కూడా స్వచ్ఛతా అవార్డులు దక్కించుకుంటాయని ఆకాంక్షిస్తున్నానని" ముఖ్యమంత్రి తెలిపారు.

**అధికారం అంటే విధ్వంసం కాదు**

"శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకూ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం. 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. ప్రతి ఒప్పందం కార్యరూపం దాల్చుతోంది. వీటి ద్వారా రానున్న రోజుల్లో 24 లక్షల ఉద్యోగాలు వస్తాయి. నిన్ననే పుట్టపర్తిలో డిఫెన్స్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసుకున్నాం. కేవలం 36 రోజుల్లో అనుమతులు తెచ్చి, భూములు ఇచ్చి దేశం గర్వించే డిఫెన్స్ ప్రాజెక్టును సాధించడం మన ప్రభుత్వ సామర్థ్యానికి నిదర్శనం. అధికారం అంటే విధ్వంసం కాదు. ప్రజల జీవితాలు మార్చే అవకాశం అని నమ్ముతున్నాం. అధికారం అంటే విశాఖకు గూగుల్ తేవడం, అమరావతికి క్వాంటం తేవడం, సీమకు డిఫెన్స్ ప్రాజెక్టు తేవడం. ఇకపై ఉత్తరాంధ్ర నుంచి వలసలు కాదు..ఉత్తరాంధ్రకే వలస వస్తారు దేశంలో ఎక్కడికి పోయినా శ్రీకాకుళం కాలనీ ఉంటుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఐటీ కంపెనీలు, డాటా సెంటర్లతో ఉత్తరాంధ్ర దశ మారుతుంది. సాగునీటి ప్రాజెక్టులతో దిశ మారుతుంది. దాదాపు రూ.1 లక్ష కోట్లతో రిలయన్స్ కూడా డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ఐటీ కంపెనీలతో పాటు ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, రెన్యూపవర్ గ్రీన్ ఎనర్జీ వంటి ప్రముఖ కంపెనీలు ఉత్తరాంధ్రలో అడుగుపెట్టాయి. జూలైలో భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభించుకుంటున్నాం. శ్రీకాకుళం జిల్లాకు మరో ఎయిర్ పోర్టు తీసుకువస్తాం. పలాసలో కొత్త ఎయిర్ పోర్ట్‌ను కూడా త్వరలో నిర్మాణం చేపడతాం. మూలపేట పోర్టు ఉత్తరాంధ్రకే అడ్వాంటేజ్ అవుతుంది. ఈ ఏడాదిలోనే మూలపేట పోర్టును ప్రారంభిస్తాం". అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

**శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధి చేస్తాం**

"రాష్ట్రంలో ఎక్కువ జాతీయ రహదారి, సముద్ర తీరం, నీరు, తెలివైన ప్రజలు ఉండే జిల్లా శ్రీకాకుళం. కానీ అభివృద్ధిలో వెనుకుంది. శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధి చేస్తాం. ఉత్తరాంధ్ర ఇన్ఫ్రా ప్రాజెక్టులతో పాటు సాగునీటి ప్రాజెక్టులపైనా దృష్టిపెట్టాం. ఉత్తరాంధ్రలో ఏ ప్రాజెక్టును ఎప్పటికల్లా పూర్తి చేయాలో ఇరిగేషన్ క్యాలెండర్ ఇచ్చాం. మద్దువలస స్టేజ్-2 జనవరి 2027, హిరమండలం ఎత్తిపోతల పథకం ఏప్రిల్ 2027, వంశధార ఫేజ్-2 స్టేజ్-2 (హిరమండలం రిజర్వాయర్) జూలై 2027, తోటపల్లి డిస్ట్రిబ్యూటరీస్ జూలై 2027, జంఝావతి రిజర్వాయర్ ప్రాజెక్ట్ డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనులు చేస్తున్నాం. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక నేరడి బ్యారేజ్‌కు అడ్డంకులు తొలగి కేంద్రం నుంచి అనుమతులు సాధించాం. నవంబర్‌లో శంకుస్థాపన చేస్తాం. రాబోయే మూడేళ్లలో నేరేడి ప్రాజెక్టు పూర్తిచేస్తామని" ముఖ్యమంత్రి తెలిపారు.

**గొడ్డలి పార్టీతో అప్రమత్తంగా ఉండాలి**

"ప్రపంచంలో తెలుగువారు అగ్రస్థానంలో ఉండాలని, దేశంలో ఏపీ నెంబర్ వన్ స్టేట్ కావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రజలంతా ఆలోచించాలి. 23 నెలల క్రితం వరకు ఉత్తరాంధ్రలో ఏమీ లేవు. నాటి పాలనలో ఎక్కడ చూసినా ప్రభుత్వ టెర్రరిజం, కబ్జాలు, బెదిరింపులు, కేసులు, అరాచకాలే. అచ్చెన్నాయుడు లాంటి నేతల్ని అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్ట్ చేశారు. గడిచిన ఐదేళ్లలో ప్రజల్లో అశాంతి, అలజడి, అభద్రత నెలకొంది. ఎవరి ఆస్తి ఎప్పుడు కబ్జా చేస్తారో తెలీని పరిస్థితి. అనేక వనరులున్నప్పటికీ గొడ్డలి పార్టీతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి వేటు పడింది. అన్నింటినీ సరిచేసి ఏపీకి మళ్లీ బ్రాండ్ క్రియేట్ చేశాం. గొడ్డలి పార్టీ నాయకులు కులాలు, మతాలు, ప్రాంతాలు మధ్య చిచ్చు పెడతారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారంతో వ్యక్తిత్వ హననం చేస్తున్నారు. నేషనల్ క్రైమ్ బ్యూరో నివేదిక ప్రకారం దేశంలో ఫేక్ న్యూస్ ప్రచారం చేసే రాష్ట్రాల్లో ఏపీ 2వ స్థానంలో ఉందంటే గొడ్డలి పార్టీనే కారణం. పంపకాల్లో తేడాలు వస్తే సొంత వాళ్లను చంపేసి మళ్లీ మాపై బురద వేస్తారు. సొంత బాబాయ్‌ని చంపి ఆ నేరం నాపై మోపారు. గొడ్డలి ప్లస్ అంటూ కొత్త నాటకాలతో వస్తారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఏదైనా ఒక పిలుపునిస్తే పాటించడంలో ఉత్తరాంధ్ర వాళ్లు ముందుంటారు. హుద్ హుద్ సమయంలో దీపావళి టపాసులు వద్దు అని చెపితే...చిన్న క్రాకర్ కూడా కాల్చలేదు. అదీ మీ నిబద్ధత"అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**ప్రధాని సూచనలు పాటిద్దాం**

"యుద్ధ ప్రభావం కారణంగా ప్రధాని మోదీ చేసిన సూచనలను బాధ్యత గల పౌరులుగా అందరం పాటించి దేశానికి సహకరిద్దాం. వర్క్ ఫ్రం హోం అలవాటు చేసుకుని వీలైనంత వరకూ ఇంట్లో నుంచే పనిచేద్దాం. బంగారం కొనడం తగ్గిద్దాం. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌లోనే ప్రయాణిద్దాం. వంట నూనెల వాడకం తగ్గిద్దాం. ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిద్దాం. మేడిన్ ఆంధ్రా, మేడిన్ ఇండియా బ్రాండ్లను కొనుగోలు చేద్దాం. టూరిజం కోసం విదేశీ పర్యటనల కంటే ఏపీలోని పర్యాటక ప్రాంతాలకు వెళ్ళాలి" అని ముఖ్యమంత్రి ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా పర్యటనలో పొదుపు చర్యల్లో భాగంగా సీఎం నాలుగు వాహనాల కాన్వాయ్‌లో మాత్రమే ప్రయాణించారు. శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట నియోజకవర్గ అభివృద్ధి నివేదికను సీఎం చంద్రబాబు ప్రజలకు చదివి వినిపించారు. వివిధ శాఖల పనితీరును ప్రజలకు వివరించారు. నియోజకవర్గ పరిధిలోని రాజులచెరువు ఆధునీకరణకు నిధులు మంజూరు చేస్తామని, ఎన్ హెచ్ 5 నుంచి నరసన్నపేట పట్టణ పరిధిలో రూ.15 కోట్లు వ్యయంతో రహదారి నిర్మాణం చేపడతామని, కింజరాపు ఎర్రన్నాయుడు చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేస్తామని, శ్రీముఖ లింగం ఆలయ ఉత్సవాలను ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతరం ప్రజా వేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం తిలకించారు.

అక్కడ సీతంపేట ఐటీడిఏ ఆధ్వర్యంలో గిరిజనులు ప్రత్యేకంగా తయారు చేసిన సవర ఆర్ట్ ఓవర్ కోటును ముఖ్య మంత్రి ధరించారు. పోలీసులు ఏర్పాటు చేసిన హెల్మెట్ బ్యాంక్‌ను చూసి సీఎం అభినందించారు. హెల్మెట్ ధరించి అక్కడే ఉన్న బుల్లెట్ వాహనం అధిరోహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్సీపీ నాయకులు

**పెళ్లకూరు, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పెళ్లకూరు మండలలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యేకు పుష్ప గుచ్ఛాలు అందజేసి, కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మధు సూదన్ రెడ్డి ప్రజా సేవలో నిరంతరం కొనసాగుతూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెళ్లకూరు మండలం ఎంపీపీ పొలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ నన్నం ప్రిష్కిల్లా మండల కన్వీనర్ ఒబ్బు వెంకట రత్నం, రఘు నాయుడు, పివి రమణారెడ్డి, సాగి జితేంద్ర, మోహన్ రెడ్డి మాతయ్య, బండి బాలు, అట్ల గోపాల్, కన్నలి బాలాజీ,



శ్రీపురం మునిరాజ, అట్ల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు





**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి పట్టణంలోని వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం శ్రీకాళహస్తి నియోజకవర్గ పట్టణ ప్రముఖులు, ప్రజలు, కార్యకర్తలు, నాయకులు మాజీ ఎమ్మెల్యేని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే శుక్రవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే మొదటగా కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ అర్ధనారీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని తన పుట్టినరోజు సందర్భంగా సతీసమేతంగా మాజీ ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించడానికి విచ్చేసిన అందరికీ భోజన ఏర్పాట్లు చేసి అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరూ తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, పగడాల రాజు, సిద్దాగుంట సుధాకర్ రెడ్డి, తిరుమలరెడ్డి, ఎంపీపీ హరి ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ నిర్మలమ్మ, జడ్పిటిసి సంధ్యారాణి, గున్నేరీ కిషోర్ రెడ్డి, కూనాటి రమణయ్య యాదవ్, బర్రి సుదర్శన్ రెడ్డి, వయ్యాల కృష్ణారెడ్డి, చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సిరాజ్ భాష, ఉత్తరాజి శరవణ కుమార్, మున్నా రాయల్, కంట ఉదయ్ కుమార్, జై శ్యామ్ రాయల్, శ్రీవారి సురేష్, పటాన్ ఫరీద్, గోరా, మాజీ ఎంపీపీ కోవి చంద్రయ్య నాయుడు, గంగారి రమేష్, ప్రభాకర్, శ్రీధర్ రెడ్డి, నగేష్ తదితర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైసీపీ కార్యకర్తలు ఉన్నారు.

# రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్‌లో కాట్రపల్లి చిరంజీవి అధ్యక్షతన రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆసుపత్రిలో వున్న రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాట్రపల్లి చిరంజీవి, పగడాల రాజు, శ్రీవారి సురేష్, కంట ఉదయ్ కుమార్, సిరాజ్ బాషా, ఫాటన్ ఫరీద్, గఫూర్, ఆవుల శ్రీను, రామచంద్ర రెడ్డి, ఫజల్, ప్రసాద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి : సిఐటియు





**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు శివకవి ముకుందా అన్నారు. శుక్రవారం ఆయన సిఐటియు నాయకులతో కలిసి నాయుడుపేట మున్సిపల్ కమిషనర్‌కు మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రతను కాపాడుతూ వర్క్ అవుట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీల్లో అమలు చేస్తున్న అవుట్సోర్సింగ్ విధానంతో మున్సిపల్ కార్మికుల జీవన భద్రత ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ దళారుల చేతుల్లో మున్సిపల్ కార్మికుల సేవలను అప్పగించడం వల్ల కార్మికుల ఉద్యోగాలు అస్థిరంగా మారుతున్నాయన్నారు. డ్రైవర్లు, క్లీనర్లు, మెకానిక్లు తదితర ఉద్యోగాలను ప్రైవేటీకరణ చేయడం కార్మిక వ్యతిరేక చర్య అన్నారు. గత అనేక సంవత్సరాలుగా శాశ్వత స్వభావం కలిగిన పనులు చేస్తున్న కార్మికులను హైకోర్టు ఆదేశాల ప్రకారం వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. వర్క్ అవుట్సోర్సింగ్ విధానాన్ని వెంటనే నిలిపి వేయాలన్నారు. ప్రైవేట్ వాహనాల విని యోగాన్ని రద్దు చేయాలన్నారు. మున్సిపల్ కార్మికుల ఉద్యోగ భద్రతను కాపాడాలన్నారు. దీర్ఘకాలంగా పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో పోరాటాలు బాట చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) నాయుడుపేట మున్సిపాలిటీ యూనియన్ కమిటీ సభ్యులు అనిల్, అజయ్, సుబ్బయ్య, మునిరత్నం, సిఐటియు క్యారెక్టర్ అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమను రక్షణ సీమగా మార్చుతున్న సిబియన్

## - డా.జి.దశరథాచారి, డా.యం.ఉమేష్ రావు



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి పెద్దపీట వేస్తూనే అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాలను అంచెలంచెలుగా అభివృద్ధి చేయాలన్న మహోన్నత ఆశయంతో పనిచేస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు రాయలసీమను రక్షణ సీమగా మార్చుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్‌రావులు కొనియాడారు. సియం చంద్రబాబు నాయుడు రాయలసీమ వాడిగా తమ ప్రాంత అభివృద్ధికి కొత్త ఆలోచనలతో పుట్టపర్తిలో రూ. 15,803 కోట్లతో 650 ఎకరాల్లో ఏఎంసిఏ ప్రాజెక్టు ఏర్పాటు చేయించటం ద్వారా సుమారు 7,500 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా దేశంలోనే మొట్టమొదటి ఫిఫ్త్ జనరేషన్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ తయారీ పరిశ్రమకు సియం చంద్రబాబునాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించడం గర్వకారణమన్నారు. యుద్ధ విమానాలను పుట్టపర్తిలోనే అభివృద్ధి చేయడంతోపాటు, వాటికి సామర్థ్య పరీక్షలు కూడా చేపట్టేలా ప్రాజెక్టును రూపొందించిన డబుల్ ఇంజిన్ కూటమి ప్రభుత్వం, శ్రీ సత్యసాయి జిల్లాలో దేశం గర్వించే అత్యంత ప్రతిష్టాత్మకమైన అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ డిఫెన్స్ ప్రాజెక్టును ఏరో నాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ–డీఆర్డీఏ సంస్థలు సంయుక్తంగా ఏర్పాటు చేయబోతుండటం రాయలసీమకు గర్వకారణం అని కొనియాడారు. నీటిపారుదల, ఉద్యానవనం, అంతరిక్ష పరిశోధన, డ్రోన్, సౌర విద్యుత్తు, పవన విద్యుత్తు వంటి రంగాల్లో దూసుకెళ్తున్న రాయలసీమ అభివృద్ధి ప్రయాణంలో నేటి రక్షణ రంగ పెట్టుబడులు మరో కీలక అడుగు కానున్నదని కొనియాడారు. రాయలసీమ చరిత్రను ఒకసారి అవలోకనం చేసుకుంటే మొదట రతనాల సీమగా, తరువాత వర్తమానంలో ఉద్యాన సీమగా, ఇప్పుడు భవిష్యత్తులో రక్షణ సీమగా ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చుకుందని, దీనికి కారణం సిబియన్ సమర్థత మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, గిరిజన సలహా మండలి సభ్యులు యం.సుబ్బయ్య, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళపాలెం పిఏసిఎస్ చైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకుడు సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణమూర్తి ఆధ్వర్యంలో ఏడు గంగమ్మల ఆలయంలో ప్రత్యేక పూజలు

**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి పట్టణంలో వెలసిన ఏడు గంగమ్మల ఆలయంలో శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి జన్మదిన సందర్భంగా స్వర్ణమూర్తి అధ్యక్షతన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండల అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ బియ్యపు మధుసూదన్ రెడ్డికి, వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు, జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయులింగేశ్వర స్వామి చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పగడాల రాజు,శ్రీవారి సురేష్, కంట ఉదయ్ కుమార్, సిరాజ్ బాషా, ఫాటన్ ఫరీద్, గఫూర్, ఆవుల శ్రీను, రామచంద్ర రెడ్డి,



ఫజల్, ప్రసాద్, ప్రసాద్, సాయి పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం

## - ఉద్యోగుల గ్రీవెన్స్ డేలో కలెక్టర్ హిమాన్షు శుక్లా



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్ఓ విజయ్ కుమార్‌తో కలిసి కలెక్టర్ ఉద్యోగుల గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు తమ సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ఉద్యోగుల సమస్యలను ఆలకించిన కలెక్టర్ పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేకంగా అర్జీలు స్వీకరించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు, సంఘాల నేతలు తమ సమస్యలపై అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెలా మూడో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉద్యోగుల గ్రీవెన్స్ డేను నిర్వహిస్తున్నామని చెప్పారు. గ్రీవెన్స్ డేలో ఉద్యోగులు తెలిపిన సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి, డిఆర్డిఏ పిడి నాగరాజు కుమారి, మెప్మా పీడీ కిరణ్ కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకట లక్ష్మమ్మ, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, డిఎం అండ్ హెచ్ఓ సుజాత, ఆర్టీసీ ఆర్ఎం షమీమ్ వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరా నగర్ గ్రామ సచివాలయంలో ప్రింటర్ ఏర్పాటు

## - అర్జీలు, వార్తలపై స్పందించిన అధికారులు

**వరదయ్యపాలెం, (రాజధాని వార్తలు):** వరదయ్యపాలెం మండలంలోని ఇందిరానగర్ గ్రామ సచివాలయంలో అధికారులు ప్రింటర్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలకు ధృవపత్రాలు, సేవలు వేగంగా అందించాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. గ్రామ సచివాలయంలో ప్రింటర్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డీవీఎంసీ మెంబర్ గుత్తి త్యాగరాజు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. అలాగే ప్రముఖ దినపత్రికల్లో వార్తలు ప్రచురితం కావడంతో ఎంపీడీఓ కార్యాలయం అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టారు.కాగా గ్రామ ప్రజలు ప్రింటర్ ఏర్పాటు పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ అధికారులకు, సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన డీవీఎంసీ మెంబర్ గుత్తి త్యాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.




ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, వరదయ్యపాలెం ఎంపీడీఓ విజయమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ బసిరెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రావణి పాల్గొన్నారు.

# సంపాదకీయం

## పొదుపు సరే, విదేశీ మదుపులు ఏవీ?

'దేశ ఆర్థిక వ్యవస్థకు నానా సమస్యలు సంచిత మవుతున్నాయి. దిగుమతి సుంకాలపై అమెరికాతో మన సంబంధాలు సజావుగా లేవు. అవి కలహశీలంగా పరిణమిస్తున్నాయి. సకల కార్యకలాపాలకు విస్తరిస్తూ, విజృంభిస్తున్న కృత్రిమ మేధ సాంకేతికతను స్వంతంగా సమకూర్చుకోవడంలో మనం వెనుకబడి ఉండడమే కాకుండా తప్పుదోవలో కూడా ఉన్నాము. ఎన్నికలలో జయపతాక నెగురవేసే విషయమై ఎంతగా శ్రద్ధాసక్తులు చూపుతున్నారో అంతకంటే మిన్నగా విదేశీ పెట్టుబడిని మళ్లీ దేశానికి తీసుకువచ్చేందుకు దృష్టి పెట్టాలి, అందుకు దీక్షాదక్షతలు చూపాలి. ప్రైవేట్ పెట్టుబడి స్తబ్దమైపోయింది. కారణమేమిటి? వ్యాపారరంగ క్షేత్రస్థాయి వాతావరణం అంతులేని కష్టనష్టాలకు మాత్రమే ఆస్కారమిచ్చేదిగా ఉన్నది. అడుగడుగునా కఠిన నిబంధనలు, దర్యాప్తు సంస్థలు వ్యాపారవేత్తలను అమితంగా భయపెడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వ్యాపార సౌలభ్యం ఎలా సాధ్యమవుతుంది? భారత ఆర్థిక వ్యవస్థ శక్తిసామర్థ్యాల పట్ల ఆశావాదులూ ఉన్నారు, నిరాశావాదులూ ఉన్నారు. అయితే ఈ ఇరువురినీ భారత్ ఒకేలా అసంతృప్తికి లోనుచేస్తోంది మనకు ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన స్టాక్ మార్కెట్ ఉన్నది. దానిని కాపాడుకునేందుకైనా మనం జాగరూకత చూపకపోతే ఎలా?' పాఠక మహాశయా, ఇవి నా మాటలు అనుకుంటున్నారా? నావి కావు. పోకిరీ వ్యాఖ్యలు చేసే ముందు కొంచెం నెమ్మదించండి. ఇవి రుచిర్ శర్మ వ్యాఖ్యలవి. దేశ ఆర్థిక వ్యవస్థను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం నిర్వహిస్తున్న తీరుతెన్నులకు తీవ్ర అభిశంసనే ఆ వ్యాఖ్యలు. ఆ వ్యాఖ్యలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నానని ఒప్పుకుంటున్నాను. అమెరికాతో సన్నగిల్లిన సంబంధాలు, విదేశీ పెట్టుబడులను మళ్లీ ఆకర్షించవలసిన ఆవశ్యకత, వ్యాపార సౌలభ్యానికి సానుకూలంగా లేని పరిస్థితులు, దర్యాప్తు సంస్థల పాత్ర గురించి రుచిర్ శర్మ వ్యాఖ్యలతో విభేదించవలసిన అవసరమేమున్నది? ఆ విషయాలేవీ ప్రజల దృష్టికి రావడం లేదు. పార్లమెంటరీ, ప్రజా చర్చలలో వాటిని తెలివిగా ఉపేక్షిస్తున్నప్పుడు ప్రజలకు వాస్తవాలు ఎలా తెలుస్తాయి? నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. రెండు రాష్ట్రాలలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆనంద డోలికలలో ఉండగా దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర కష్టనష్టాల నెదుర్కొంటున్న వాస్తవాన్ని ఆయన గుర్తించారు. ఆ కఠోర సత్యాన్ని ఆయన అసాధారణంగా ఒప్పుకున్నారు. ప్రభుత్వం చేసిన తప్పులు, చేయని ప్రజాహిత పనులకు సంభవించిన, ఇంకా సంభవిస్తోన్న ఎనలేని కష్టనష్టాలకు ఉపశమనంగా ప్రజలు త్యాగాలు చేయాలని ప్రధానమంత్రి అభిలషిస్తున్నారు. ఆ మేరకు పిలుపునిచ్చారు కూడా. వాస్తవాలు ఎంత కఠినంగా ఉన్నాయో చూడండి: ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త యుద్ధం ప్రారంభమై ఈ నెల 31 నాటికి మూడు నెలలు పూర్తవుతాయి. యుద్ధం ఆగిపోయే సూచనలు కానరావడం లేదు; పశ్చిమాసియాలోని దేశాలన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆ యుద్ధంలో పాల్గొంటూనే ఉన్నాయి; బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107 డాలర్లుగా ఉన్నది; రూపాయి మారకం విలువ డాలర్‌కు రూ.95.70గా ఉన్నది. రూపాయి విలువ ఎన్నడూ ఇంతగా పతనం కాలేదు; అధికారికంగా వినియోగ ధరల సూచీ ద్రవ్యోల్బణం 3.5శాతం కాగా ఆహార ద్రవ్యోల్బణం 4.33శాతం; గృహావసరాల ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.913 కాగా కమర్షియల్ సిలిండర్ ధర రూ.3077 నుంచి రూ.3237 దాకా ఉంటోంది; డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణం 8.3శాతం; ఏప్రిల్--డిసెంబర్ 2025లో నికర విదేశీ పెట్టుబడి ఇలా ఉన్నది: విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు-300 కోట్ల డాలర్లు (ఇది చాలా స్వల్పం) కాగా, విదేశీ సంస్థాగత పెట్టుబడులు 4.3 బిలియన్ డాలర్ల కంటే తక్కువ; 2025--26 ఆర్థిక సంవత్సరంలో ప్రైవేట్ మూలధన పెట్టుబడుల ప్రతిపాదనల మొత్తం విలువ రూ.6.6 నుంచి 6.8 లక్షల కోట్లు; 2025-26లో బంగారం దిగుమతుల విలువ 7200 కోట్ల డాలర్లు; ఏడాదికి 50 రోజుల పని కల్పించే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసిన తరువాత పేద ప్రజలకు లబ్ధి చేకూర్చే వేతన ఉపాధి కార్యక్రమం ఏదీ అమల్లో లేదు. ఈ సమస్యలన్నిటినీ అధిగమించడమెలా? ప్రస్తుత ఆపత్కాలాన్ని అధిగమించేందుకు చేయవలసిన వాటి విషయమై ఆయన నేరుగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అవేమిటో చూద్దాం. బంగారం దిగుమతులను నిలిపివేయాలి లేదా గణనీయంగా తగ్గించాలి? అన్ని విషయాలలోను పొదుపు పాటించి తీరాలి. ఇంధన వినియోగం, వంటనూనెలు, ఎరువులు మొదలైన వాటి వినియోగంలో ఆత్మసంయమనం వహించాలి. అనవసర దిగుమతులను పూర్తిగా నిరోధించాలి. ఇంకా ఇలాంటివే మరికొన్ని. మంచిదే. ప్రజలు పాటిస్తారు. కొన్ని విషయాలలో ప్రభుత్వ సూచనలు రాకముందే వారు వాటిని పాటిస్తున్నారని కూడా చెప్పవచ్చు. మరీ ముఖ్యమైన విషయమేమిటంటే ప్రధానమంత్రి తక్షణమే చేయవలసింది ఒకటి ఉన్నది: తన ప్రభుత్వ పనితీరును నిశితంగా విశ్లేషించుకోవడం. ఆత్మపరిశీలనతోనే అన్ని మంచి పనులు ప్రారంభమవుతాయి మరి. అడ్డూ అదుపూ లేకుండా ఇంధన వినియోగానికి కారకుడుగా మొదట ప్రధానమంత్రినే చెప్పాలి. ఆయన ఇంచుమించు ప్రతి రోజూ ఢిల్లీ నుంచి సుదూర ప్రాంతాలలో ప్రాంభోత్సవాలకు లేదా కొత్త ప్రభుత్వ పదవీ ప్రమాణ స్వీకారోత్సవాలకు విమానంలో వెళ్లుతుంటారు (తిరిగి ఢిల్లీకి వస్తారు). ఆయన కాన్వాయ్ చాలా పొడవుగా ఉంటుంది. ఇప్పుడు దానిని కుదించారనుకోండి. ఇక ఆయన ఆర్థికమంత్రి దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత దుర్గతి గురించి ఒక్కసారి కూడా మాట్లాడలేదు (యూపీఏ ప్రభుత్వ హయాంలో అంతర్జాతీయ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ ఒకటి భారత్‌ను నాలుగు బలహీన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా పేర్కొన్నదని ఆమె మహదానందంతో చెప్పుతుంటారు).

# క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి : డాక్టర్ అఫ్రోజ్

## - అరట్లకట్టలో టీబీ ముక్త భారత్ కార్యక్రమం





**కరప, (రాజధాని వార్తలు):** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "టిబి ముక్త భారత్" లక్ష్య సాధనలో భాగంగా క్షయ వ్యాధి నిర్మూలనకు విస్తృత చర్యలు చేపడుతోందని, ప్రజలందరూ సహకరించాలని కరప వైద్యాధికారి తెలిపారు. కాకినాడ రూరల్ కరప మండలం అరట్లకట్ట జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో డాక్టర్ అఫ్రోజ్ ఆధ్వర్యంలో టీబీఎంబీఏ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు ఉచిత పరీక్షలు, చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. రెండు వారాలకు పైగా దగ్గు ఉంటే వెంటనే టిబి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టిబి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా పూర్తిగా వాడాలని, పోషకాహారం తీసుకోవాలని సూచించారు. టిబి రోగులను వివక్షకు గురి చేయకూడదని, వ్యాధి నిర్మూలనలో ప్రభుత్వంతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజలంతా అవగాహనతో ముందుకు వచ్చి టిబి పరీక్షలు చేయించుకుని క్షయ వ్యాధి నిర్మూలనకు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అరట్లకట్ట జనసేన గ్రామ అధ్యక్షులు బత్తుల సతీష్, గొడ్డటిపాలెం జనసేన గ్రామ అధ్యక్షులు వీరంరెడ్డి ముత్యాలరావు, మెడికల్ సిబ్బంది రాజు గోపాలరావు, గోవిందరాజులు, డేవిడ్ రాజ్, సిహెచ్ సుబ్బలక్ష్మి, పి వెంకటలక్ష్మి, పి లోవరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట గడువులో సర్వే పూర్తి చెయ్యాలి : జిల్లా ఇంచార్జి ప్రదీప్



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** జనగణన సర్వేను నిర్ధిష్ట గడువు లోపు పూర్తి చెయ్యాలని సెన్సెస్ జిల్లా ఇంచార్జి ప్రదీప్ అన్నారు. సామర్లకోట మున్సి పాలిటీలో జరుగుతున్న జనగణన ప్రక్రియను సెన్సెస్ జిల్లా ఇంచార్జి ప్రదీప్ పరిశీలించారు. సామర్లకోట పట్టణం పరిధిలో గల వేలంపేట తాండ్ర పాపారాయుడు విగ్రహం ఏరియాలో గల 85వ హౌస్ బ్లాక్ లిస్టింగ్ ఫీల్డ్ సర్వేను ప్రదీప్ సందర్శించి తనిఖీ చేసారు. ఈ సందర్బంగా ఆయన ఎన్యూమరేటర్లతో మాట్లాడుతూ నిర్దిష్ట గడువులో సర్వే పూర్తి చేయవలసినదిగా సూచించారు. అలాగే సూపర్‌వైజర్లను, ప్రతి ఎన్యూమరేటర్ ప్రతి రోజు కనీసం 30 కుటుంబాల డేటా పూర్తి చేసే విధంగా చూడాలని ఆదేశించారు. ఇంకా సర్వే నిర్వహణపై ఆయన పలు సూచనలు అందించారు.

# భద్రత, ఆరోగ్యం, విద్యా హక్కులపై అవగాహన అవరం

## - చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ బి శ్రీనివాసరావు

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** భద్రత, ఆరోగ్యం, విద్యా హక్కులపై కిషోరి బాలికలకు అవగాహన అవసరం అని చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ బి శ్రీనివాసరావు అన్నారు. కిషోరి వికాసం వేసవికాలం కార్యక్రమాలలో భాగంగా జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో జి ఉష అధ్యక్షతన సామర్లకోట పట్టణం కొత్తూరు సచివాలయం అంగన్వాడీ సెంటర్‌లో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఉమాదేవి ఆధ్వర్యంలో కౌమార బాలికల కోసం కిషోరి వికాసం వేసవి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోక్సో చట్టం, బాలికల భద్రత, సురక్షిత స్పర్శ - అసు రక్షిత స్పర్శ, బాల్య వివాహాల నివారణ, ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న బాలికలు తమ భద్రత, ఆరోగ్యం, విద్య మరియు హక్కులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం చాలా అవసరమని తెలిపారు. ప్రస్తుత సమాజంలో బాలికలపై జరుగుతున్న వేధిం పులు, దాడులను నివారించేందుకు ప్రభుత్వం పోక్సో చట్టాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా బాలలపై లైంగిక వేధింపులు, దాడులు, అనుచిత ప్రవర్తనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని వివరించారు. అలాగే ప్రతి బాలిక సురక్షిత స్పర్శ, అసురక్షిత స్పర్శల మధ్య తేడాను తప్పనిసరిగా తెలుసుకోవాలని సూచించారు. ఎవరైనా



అనుచితంగా ప్రవర్తించినప్పుడు వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. భయపడకుండా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు. బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, తమ లక్ష్యాలను సాధించేందుకు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసంపై దృష్టి పెట్టాలని సూచించారు. కిషోరి వికాసం కార్యక్రమాల ద్వారా బాలికలకు ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రత, మానసిక ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, స్వీయ రక్షణ వంటి అంశాలపై శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ బాలికలు ఇలాంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పద్మావతి, సీతారత్నం, మంగ తాయారు, రత్న కుమారి, కౌమార బాలికలు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం బాలికలకు పలు సూచనలు, అవగాహన పత్రాలు అందజేశారు.

# పర్యావరణ పరిరక్షణపై రైల్వే స్టేషన్లో అవగాహన




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, అవగాహన కార్యక్రమాలను సామర్లకోట రైల్వే స్టేషన్‌లో స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. మే 15వ తేదీ నుండి జూన్ 5వ తేదీ వరకు పర్యావరణ దినోత్సవ ప్రచార కార్యక్రమాల్లో భాగంగా పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ రహిత రైల్వేలపై అవగాహన కల్పించడం, రైల్వే స్టేషన్లు కేవలం రవాణాకే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా తమ వంతు కృషి చేస్తూ, ప్రజలలో చైతన్యాన్ని తీసుకు రావడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సామర్లకోట రైల్వే స్టేషన్ మేనేజర్ రమేష్ అన్నారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ సిబ్బందితో పర్యావరణ పరిరక్షణకు సంబంధించి ప్రతిజ్ఞను చేపట్టారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆ వార్తలో నిజమే లేదు.. ఎక్స్ వేదికగా ఖండించిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ :** విదేశీ పర్యటనలపై కూడా కేంద్ర ప్రభుత్వం పన్ను లేదా సర్‌చార్జ్ విధించేందుకు యోచిస్తోందంటూ వచ్చిన వార్తలపై ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఆ కథనంలో నిజమనేదే లేదని తేల్చి చెప్పారు. పశ్చిమాసియా ఘర్షణలతో ముడిచమురు ధరలు పెరగడం, రూపాయి మారకం విలువ అంతకంతకూ పతనం అవుతున్న నేపథ్యంలో ఆర్థిక రంగంపై ఒత్తిడి తగ్గించేందుకు ప్రభుత్వం విదేశీ పర్యటనలపై తాత్కాలికంగా పన్ను విధించేందుకు యోచిస్తోందని సీఎన్‌బీసీ-టీవీ18 ఒక కథనాన్ని ప్రసారం చేసింది. ఈ కథనంపై ప్రధాని ఘాటుగా స్పందించారు. 'ఇది పూర్తిగా అసత్యం. ఈ కథనంలో వాస్తవమనేదే లేదు. విదేశీ పర్యటనలపై ఆంక్షలు విధించే ప్రశ్నే లేదు. వ్యాపార నిర్వహణ, ప్రజల జీవనాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు మేము కట్టుబడి ఉన్నాము' అని ప్రధాని ఎక్స్ వేదికగా స్పష్టతనిచ్చారు. ప్రధాని పోస్టు తరువాత ఆ వార్తా ఛానల్ కూడా తన కథనాన్ని ఉపసంహరించుకుంది. తమ కథనంలో కచ్చితత్వం లోపించిందని అంగీకరించింది. ఈ తప్పిదానికి విచారం వ్యక్తం చేస్తున్నామంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. దేశంలో ఇంధన రంగంలో గడ్డు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రధాని శుక్రవారం యూఏఈలో పర్యటించారు. భారత్‌లో వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలకు సంబంధించి యూఏఈతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. దేశీయ ఇంధన రంగ భద్రత, ధరల హెచ్చుతగ్గుల నుంచి రక్షణ దిశగా ఈ ఒప్పందం కుదిరింది.

# "ఫ్రెండ్లీ పోలీసింగ్"కు సహకరించాలి : డీఎస్పీ



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** "ఫ్రెండ్లీ పోలీసింగ్"కు ప్రజలు సహకరించాలని డిఎస్పీ ఎ బాల గంగాధర్ తిలక్ పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా ఎస్పీ జీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు పెద్దాపురం డిఎస్పీ ఏబిజి తిలక్ ఆధ్వర్యంలో పెద్దాపురం సిఐ వైఆర్కే శ్రీనివాస్, ఎస్ఐ మౌనికలు సిబ్బందితో కలిసి పెద్దాపురం టిట్కో గృహ సముదాయల వద్ద "ఫ్రెండ్లీ పోలీసింగ్" కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా డిఎస్పీ తిలక్ మాట్లాడుతూ ప్రజలకు అసాంఘిక కార్యకలాపాలపై అవగాహన కల్పించారు. అలాగే ఇంట్లో ఎవరు లేనప్పుడు పగలైనా, రాత్రి అయినా ఎటువంటి విలువైన ఆభరణాలు, వస్తువులు, నగదు ఉంచరాదన్నారు. అలాగే గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు గురించి వారు వివరించారు. ప్రధానంగా మహిళల కోసమే ఏపీ పోలీస్ యాప్‌తో మహిళా, చిన్నపిల్లల భద్రత భరోసా ధైర్యం కనిపిస్తుందన్నారు. అయితే మీ చుట్టుపక్క ప్రాంతాల్లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని వారు ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# అత్యాచారం కేసులో సీఐ చిన్నమల్లయ్యకు హైకోర్టు షాక్




**అమరావతి, (రాజధాని వార్తలు):** అత్యాచారం ఆరోపణలతో నమోదైన కేసులో సీఐ చిన్నమల్లయ్యకు హైకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. పిటిషనర్ కుమారుడు శివశంకర్, బాధితురాలికి ఫోన్ చేసి బెదిరించినట్లు, ఫోన్‌కు మెసేజ్‌లు పంపించినట్లు ఆధారాలను ప్రాసిక్యూషన్ కోర్టు ముందు ఉంచిందని గుర్తు చేసింది. పిటిషనర్ తన అధికారాన్ని ఉపయోగించి దర్యాప్తులో జోక్యం చేసుకోవడంతో పాటు బాధితురాలిని ప్రభావితం, ఒత్తిడి చేసే అవకాశం ఉందని అభిప్రాయపడింది. కోర్టు ముందున్న వివరాలు, ఆరోపణల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని, ముందస్తు బెయిల్ పొందేందుకు పిటిషనర్ అర్హుడు కాదని భావిస్తున్నామని పేర్కొంది. ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు జస్టిస్ మెడమల్లి బాలాజీ ఉత్తర్వులు ఇచ్చారు. అత్యాచారం చేశారంటూ తనపై పల్నాడు జిల్లా, వినుకొండ మండలం, బ్రాహ్మణపల్లికి చెందిన ధనలక్ష్మి అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా వినుకొండ పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సీఐ చిన్న మల్లయ్య హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

# సిద్ధార్థ్‌తో ప్రయాణంపై ఆసక్తికర విషయాలు!



క్యూట్ కపుల్‌గా అదితి రావు హైదరి– సిద్ధార్థ్‌ల బంధం గురించి ప్రేక్షకుల్లో ఎప్పుడూ ప్రత్యేకమైన ఆసక్తి కనిపిస్తుంది. ఈ జంట వ్యక్తిగత జీవితాన్ని ఎంతో హుందాగా, సాదాసీదాగా గడపడానికే ఇష్టపడతారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అదితి, సిద్ధార్థ్‌తో తనకున్న అనుబంధం, ప్రేమ, జీవిత భాగస్వామ్యం గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఒకరినొకరు అర్థం చేసుకోవడంలోనే నిజమైన బంధం దాగి ఉందంటూ ఎంతో పరిణతితో మాట్లాడారు. ప్రేమ అనేది ఒకరినొకరు ఇష్టపడటమే కాదు. ఎదుటి వ్యక్తి వ్యక్తిత్వాన్ని..వారి ఆలోచనలను గౌరవించడం. సిద్ధార్థ్‌తో తనకున్న బంధం భార్యాభర్తల బంధం మాత్రమే కాదని అంతకంటే మిన్నగా మంచి స్నేహం, సమతుల్యమైన భాగస్వామ్యం ఉందని పేర్కొన్నారు. తామిద్దరం ఒకే వృత్తిలో ఉన్నా వ్యక్తిగత జీవితంలోకి వచ్చేసరికి సాధారణ వ్యక్తుల్లాగే సమయాన్ని గడపడానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. సిద్ధార్థ్ వ్యక్తిత్వం గురించి కొన్ని విషయాలు పంచుకున్నారు. సిద్దార్ద్ ఎంతో స్పష్టమైన ఆలోచనలు గల వ్యక్తి. జీవితంలోని ప్రతి విషయాన్ని ఎంతో లోతుగా విశ్లేషిస్తాడు. కష్ట సుఖాల్లో ఒకరికొకరు వెన్నుదన్నుగా నిలబడుతుంటాం. ఇలా మెలగడం అన్నది ఆరోగ్యకరమైన బంధానికి పునాదిగా చెప్పొచ్చు. తమ ప్రయాణంలో ఒకరి విజయాలను మరొకరు సెలబ్రేట్ చేసుకోవడమే కాకుండా కెరీర్ పరంగా వచ్చే ఒడిదుడుకులను కూడా ఇద్దరం కలిసి ఎదుర్కొంటామని విశ్వాసాన్ని వ్యక్తం చేసారు. వృత్తిపరమైన జీవితం – వ్యక్తిగత జీవితాన్ని సమన్వయం చేసుకోవడం గురించి అదితి తనదైన శైలిలో స్పందించారు. నటీనటులుగా నిరంతరం షూటింగులు, ప్రయాణాలతో బిజీగా ఉన్నా ఒకరి కోసం ఒకరు సమయాన్ని కేటాయించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. చిన్న చిన్న విషయాల్లో ఆనందాన్ని వెతుక్కోవడం, ఇద్దరం కలిసి మాట్లాడుకోవడం బంధాన్ని మరింత దృఢంగా మార్చిందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఇద్దరు ఎవరి ప్రాజెక్టులతో వారు బిజీగా ఉన్నా సోషల్ మీడియాలో పరస్పరం మద్దతు ఇచ్చుకుంటూ అభిమానులను అలరిస్తున్నారు.

గ్లామర్ ప్రపంచంలో ఉంటూ ఎక్కడా అతి ప్రదర్శన లేకుండా వ్యక్తిగత విషయాలను గోప్యంగా ఉంచుకుంటూనే హుందాగా వ్యవహరించడం ఈ జంట ప్రత్యేకత. అదితి పంచుకున్న ఈ విషయాలు ఆదర్శవంతమైన బంధానికి నిదర్శనంగా నిలుస్తున్నాయంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అదితి రావు హైదరి మాటలను బట్టి చూస్తే.. విజయవంతమైన జీవిత భాగస్వామ్యానికి పరస్పర గౌరవం, నమ్మకం ఎంత అవసరమో అర్థమవుతుంది. సినిమా ఇండస్ట్రీలో ఎన్నో బంధాలు త్వరగా బీటలు వారుతోన్న తరుణంలో సిద్ధార్థ్–అదితిల అనుబంధం ఎంతోమందికి మంచి స్ఫూర్తిని ఇస్తుంది. జీవితాంతం ఒకరికొకరు తోడుగా ఉంటూ కెరీర్‌లోనూ వ్యక్తిగత జీవితంలోనూ జంట ఇలాగే ముమ్ముందుకూ సాగాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# ఇటలీలో సూపర్ స్టార్ సోయగాలు.. సమ్మర్‌లో చిల్ అవుతూ



సౌత్ లేడీ సూపర్ స్టార్‌గా గుర్తింపు తెచ్చుకున్న నయనతార నిత్యం సినిమా షూటింగ్‌లతో అటు కుటుంబ బాధ్యతలతో తలమునకలవుతున్న విషయం తెలిసిందే.అయితే వీటన్నింటికి కాస్త గ్యాప్ ఇస్తూ సమ్మర్ వెకేషన్‌లో భాగంగా ఇటలీకి వెళ్ళింది ఈ ముద్దుగుమ్మ. ఫ్యామిలీతో కలిసి ఒక రిసార్ట్‌కు వెళ్ళిన ఈమె అక్కడి అందాలను చూసి మంత్ర ముగ్దురాలయింది. ఇక అందులో భాగంగానే అక్కడి సౌందర్యాలను అభిమానులతో పంచుకుంటూ తాను కూడా గ్లామర్ లుక్కులో కనిపించి అభిమానులను ఆకట్టుకుంది. అసలు విషయంలోకి వెళ్తే .. సమ్మర్ వెకేషన్‌లో భాగంగా ఇటలీ వెళ్లిన నయనతార..బ్లాక్ పోల్కా డాట్ కలిగిన వైట్ ఆఫ్వైన్ ఏ – లైన్ మ్యాక్సీ డ్రెస్ ధరించి తన అందాలతో ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. జుట్టును ముడి వేసి లావెండర్ కలర్ పువ్వుల దగ్గర వాటి వాసనను ఆస్వాదిస్తూ చాలా క్యూట్ ఎక్స్ప్రెషన్స్‌తో అందరి దృష్టిని ఆకట్టుకుంది నయనతార. ఇక తాజాగా ఇటలీ వెళ్లిన ఈమె అక్కడ చిల్ అవుతూ షేర్ చేసిన ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఇక నయనతార విషయానికొస్తే.. ఇండస్ట్రీకి వచ్చి దాదాపు రెండు దశాబ్దాలకు పైగానే అవుతున్నా వరుస విజయాలను సొంతం చేసుకుంటూ మరింత బిజీగా మారిపోయింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో కూడా హీరోయిన్గా అవకాశాలు అందుకుంటూ బిజీగా మారుతూ.. తన సినిమాలతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఇకపోతే ఈ ఏడాది మెగా స్టార్ చిరంజీవి సరసన మన శంకర్ వరప్రసాద్ గారు సినిమాలో హీరోయిన్గా నటించి తన అద్భుతమైన పర్ఫామెన్స్‌తో మరొకసారి అందరి దృష్టిని ఆకట్టుకుంది నయనతార. ఇక ప్రస్తుతం గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో యష్ హీరోగా నటిస్తున్న టాక్సిక్ సినిమాలో నయనతార నటిస్తోంది. హీరో యష్ కి సోదరి పాత్ర పోషిస్తుంది ఈ ముద్దుగుమ్మ. పాన్ ఇండియా చిత్రంగా రాబోతున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఇక అలాగే వేణు ఉదయకుమార్ దర్శకత్వం వహించిన రాజకీయ థ్రిల్లర్ మూవీ పేట్రియాట్‌లో కూడా నటించింది. ఇందులో మమ్ముట్టి, మోహన్ లాల్ ఇద్దరు ప్రధాన పాత్రలు పోషించారు.. ఇక ఈ చిత్రంతో పాటు 2020లో మంచి విజయం అందుకున్న భక్తి రస ఫాంటసీ కామెడీ మూవీ మూకుత్తి అమ్మన్ సినిమాకి సీక్వెల్‌గా మూకుత్తి అమ్మన్ 2లో కూడా నటిస్తోంది. ఈ చిత్రానికి సుందర్. సి దర్శకత్వం వహిస్తున్నారు. అలాగే యాక్షన్ డ్రామాగా వస్తున్న లేడీ ఓరియంటెడ్ మూవీ రక్కయి చిత్రంలో కూడా నయనతార నటిస్తోంది. అలాగే ప్రియమైన విద్యార్థులారా అనే ఒక మలయాళ సిరీస్‌లో నటిస్తోంది. నివిన్ పౌలీ హీరోగా నటిస్తున్నారు. అలాగే డ్యూడ్ ఫేమ్ విక్కీ దర్శకత్వం వహిస్తున్న ఫాంటసీ డ్రామా మన్నంగట్టి అనే చిత్రంలో కూడా నటిస్తోంది. ఇక దీంతో పాటు మరికొన్ని చిత్రాలలో ఈమె నటిస్తోంది.

# హనుమాన్ 3డీ కోసం భారీ ప్లాన్... ఫ్యాన్స్‌కు మైండ్ బ్లోయింగ్ ఎక్స్‌పీరియన్స్!




సూపర్ హీరో సినిమాలకు ప్రేక్షకుల్లో ఎప్పుడూ ప్రత్యేకమైన ఆదరణ ఉంటుంది. అయితే భారతీయ పురాణాల స్ఫూర్తితో తెరకెక్కిన హను మాన్ సినిమా మాత్రం ఆ జానర్‌ను కొత్త స్థాయిని తీసుకెళ్లింది. చిన్న సినిమాగా విడుదలై దేశవ్యాప్తంగా సంచలన విజయాన్ని అందుకున్న ఈ సినిమా ఇప్పుడు మరింత భారీ అనుభూతితో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సూపర్ హీరో తేజ సజ్జ హీరోగా, డైరెక్టర్ ప్రశాంత్ వర్మ రూపొందించిన ఈ విజువల్ వండర్ జూన్ 25, 2026న 3డీ వెర్షన్‌లో ప్రపంచ వ్యాప్తంగా రీ-రిలీజ్ కానుంది. ఇప్పటికే నేషనల్ అవార్డు అందుకుని, బాక్సాఫీస్ వద్ద అద్భుత రికార్డులు సృష్టించిన ఈ సినిమా ఇప్పుడు మరింత గ్రాండియర్‌గా ప్రేక్షకులను థియేటర్లకు రప్పించేందుకు సిద్ధమైంది. ముఖ్యంగా భారీ స్క్రీన్‌లపై 3డీ ఫార్మాట్‌లో ఈ సినిమా ఎలా ఉంటుందోనన్న ఆసక్తి అభిమానుల్లో కనిపిస్తోంది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో కీలకమైన సినిమాగా నిలిచిన హనుమాన్‌ను మళ్లీ థియేటర్లలో చూడాలని చాలా కాలంగా అభిమానులు కోరుకుంటుండగా, ఇప్పుడు ఆ కోరిక మరింత స్పెషల్ ఎక్స్‌పీరియన్స్ రూపంలో నెరవేరబోతోంది. భారతీయ పురాణాలు, ఆధునిక విజువల్ ఎఫెక్ట్స్, సూపర్ హీరో ఎలిమెంట్స్‌ను కలిపి రూపొందించిన హనుమాన్ మొదటి రిలీజ్ టైమ్‌లోనే ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. ఇప్పుడు 3డీ వెర్షన్ కోసం చిత్ర బృందం పలు టెక్నికల్ డెవలప్‌మెంట్స్ చేసినట్లు సమాచారం. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు, హనుమాన్ శక్తులను చూపించే విజువల్స్, క్లైమాక్స్ ఎపిసోడ్‌లు 3డీలో మరింత థ్రిల్లింగ్‌గా కనిపించేలా ప్రత్యేకంగా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. హీరో తేజ సజ్జ నటనకు అప్పట్లో ప్రశంసలు దక్కగా, ఈసారి అతని సూపర్ హీరో అవతారం మరింత ఎలివేటెడ్‌గా కనిపించనుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. హీరోయిన్ అమృత అయ్యర్ తన సహజ నటనతో కథలో భావోద్వేగాలను బలంగా మోసుకెళ్లగా, వరలక్ష్మి శరత్‌కుమార్ పాత్ర సినిమాకు మరింత బలం చేకూర్చింది. మరోవైపు విలన్‌గా వినయ్ రాయ్ చూపించిన క్రూరత్వం, అతని స్క్రీన్ ప్రెజెన్స్ సినిమాకు పెద్ద హైలైట్‌గా నిలిచాయి. ఈ పాత్రలన్నీ ఇప్పుడు 3డీ ఫార్మాట్‌లో మరింత ప్రభావవంతంగా అనిపిస్తాయని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. కాగా సినిమా సక్సెస్‌లో మ్యూజిక్ కూడా కీలక పాత్ర పోషించింది. మ్యూజిక్ డైరెక్టర్ గౌరా హరి అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అప్పట్లో థియేటర్లలో గూస్‌బంప్స్ తెప్పించగా, ఇప్పుడు డాల్బీ సౌండ్‌తో కూడిన 3డీ ఎక్స్‌పీరియెన్స్‌లో అది నెక్స్ట్ లెవెల్‌కు వెళ్లనుంది. ప్రతి యాక్షన్ బ్లాక్, ప్రతి ఎమోషనల్ సీన్ ఆడియన్స్ ను పూర్తిగా కథలో ముంచెత్తేలా సౌండ్ డిజైన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు సమాచారం. నిర్మాత కె. నిరంజన్ రెడ్డి నేతృత్వంలోని ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ ఈ రీ రిలీజ్‌ను కేవలం సాధారణ విడుదలగా కాకుండా ఓ థియేట్రికల్ ఈవెంట్‌లా ప్లాన్ చేస్తోంది. ఇప్పటికే సోషల్ మీడియాలో హనుమాన్ 3డీ పోస్టర్లు, టీజింగ్ విజువల్స్ వైరల్ అవుతుండగా, అభిమానుల్లో భారీ ఎగ్జైట్మెంట్ నెలకొంది. థియేటర్లలో మళ్లీ ఆ భక్తి, ఆ విజువల్ గ్రాండియర్, ఆ సూపర్ హీరో ఎమోషన్‌ను ఆస్వాదించేందుకు సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# పెద్ది ట్రైలర్ చూసి ఉత్సాహం ఆపుకోలేకపోయిన చిరూ.. బుచ్చిబాబుకు సారీ!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం పెద్దిపై అంచనాలు రోజురోజుకీ ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇప్పటికే పోస్టర్లు, గ్లింప్స్, మేకింగ్ అప్డేట్స్‌తో ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచిన ఈ సినిమా ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. దానికి కారణం మెగాస్టార్ చిరంజీవి చేసిన తాజా కామెంట్స్. సాధారణంగా తనకు నచ్చిన విషయాలను అభిమానులతో పంచుకోవడంలో ముందుండే చిరంజీవి, ఈసారి పెద్ది ట్రైలర్ చూసిన వెంటనే తన ఉత్సాహాన్ని అదుపులో పెట్టుకోలేక కొన్ని కీలక విషయాలను బయటపెట్టేశారు. దీంతో #ChiruLeaks మరోసారి ట్రెండింగ్‌లోకి వచ్చింది. పెద్ది ట్రైలర్‌పై చిరంజీవి ఇచ్చిన రియాక్షన్ చూస్తుంటే, పెద్ది కేవలం ఓ కమర్షియల్ సినిమా కాదనిజ.. ఎమోషన్స్, ఎలివేషన్స్, ఇంటెన్స్ డ్రామాతో కూడిన ఒక పవర్‌ఫుల్ మూవీ ఎక్స్‌పీరియెన్స్‌గా ఉండబోతుందనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. చిరంజీవి సోషల్ మీడియాలో షేర్ చేసిన పోస్ట్ ఇప్పుడు అభిమానుల్లో భారీ హైప్‌ను క్రియేట్ చేస్తోంది. ట్రైలర్‌ను ప్రత్యేకంగా చూసిన తర్వాత డైరెక్టర్ బుచ్చిబాబుకు సరదాగా క్షమాపణలు చెబుతూ, ఎక్సైట్మెంట్ ఆపుకోలేకపోయాను అని చెప్పడం అభిమానులను మరింత ఆకట్టుకుంది. ట్రైలర్‌లో ఎమోషన్, ఎలివేషన్, మ్యాడ్‌నెస్.. అన్నీ నెక్స్ట్ లెవెల్‌లో ఉన్నాయని చిరూ చెప్పిన మాటలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అంతేకాదు, ట్రైలర్‌లోని ఓ డైలాగ్‌ను కూడా చిరంజీవి లీక్ చేయడం సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. “మీరందరూ నేను ఆడానని అనుకుంటున్నారు... నేను పోరాడాను సారు...” అనే ట్రైలర్‌లోని డైలాగ్‌ను చిరూ లీక్ చేయగా, ఆ డైలాగ్ ఇప్పటికే మెగా ఫ్యాన్స్‌కు గూస్‌బంప్స్‌ను ఇస్తోంది. ఈ ఒక్క లైన్‌తోనే సినిమాలో హీరో పాత్ర ఎంత ఎమోషనల్ మరియు ఇంటెన్స్‌గా ఉండబోతోందో అర్థమవుతోందని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. రామ్ చరణ్ పెర్ఫార్మెన్స్, బుచ్చిబాబు విజన్, ఏఆర్ రెహమాన్ సంగీతం కలిసి ట్రైలర్‌ను ప్యూర్ సినిమా మ్యాజిక్ స్థాయికి తీసుకెళ్లాయని చిరంజీవి ప్రశంసించడం అందరికీ ఆసక్తిని కలిగిస్తోంది.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

## - ఐ.సి.డి.ఎస్ పర్యవేక్షకురాలు జానకి



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** మండలంలోని రామన్నపేట గ్రామంలో శుక్రవారం కిషోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు జానకి మాట్లాడుతూ 11 నుంచి 18 సంవత్సరాలు వయస్సు గల ఆడపిల్లలకు కిషోరి వికాసం కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించడం జరిగిందని ఆమె అన్నారు. బాలికలు చదువుపై దృష్టి సారించాలని, కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలని జానకి తెలియజేశారు. అదేవిధంగా భవిష్యత్‌లో వారు తమ కాళ్లపై తాము నిలబడేలా ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త రమణమ్మ పాల్గొన్నారు.

# క్లస్టర్ ఇన్చార్జిలతో బొత్స సమావేశం

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** గజపతినగరం నియోజకవర్గ పరిధిలోగల గజపతినగరం, దత్తి రాజేరు మండలాల క్లస్టర్ ఇన్చార్జిలతో శనివారం నాడు సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు గజపతి నగరం నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య విలేకరులకు తెలియజేశారు. శనివారం ఉదయం 10 గంటలకు ఈ సమావేశం జరగనున్నట్లు ఆయన అన్నారు గజపతినగరం, దత్తి రాజేరు మండలాలలో గల క్లస్టర్ ఇన్చార్జిలు మాత్రమే ఈ సమావేశానికి హాజరు కావాలని మాజీ ఎమ్మెల్యే బొత్స పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



# నెరవేరిన బాబు హామీ

## - కిడ్నీ బాధిత కుటుంబానికి నాలుగు నెలల్లో ట్రిబుల్ బెడ్ రూం ఇళ్లు - 120 రోజుల్లో 12.50 లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తి - ప్రారంభించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ - బాబుకు, మంత్రికి జీవితాంతం రుణ పడి ఉంటామన్న కుటుంబం






**గజపతినగరం, (విజయనగరం), (రాజధాని వార్తలు):** ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కిడ్నీ బాధిత కుటుంబానికి నాలుగు నెలల్లో ట్రిబుల్ బెడ్ రూం ఇళ్లు పూర్తి చేసి ఇచ్చింది కూటమి ప్రభుత్వం. గజపతినగరం నియోజకవర్గంలోని దత్తిరాజేరు మండలం దత్తి గ్రామంలో గత ఏడాది అక్టోబర్ 1న ఎన్టీఆర్ సామాజిక ఫించన్ పంపిణీ కార్యక్రమం నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి చెప్పిన వివరాలతో గ్రామంలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకుని తీవ్ర ఇబ్బందులు పడుతోన్న పొట్నూరు అప్పల రాజు ఇంటికి వెళ్లిన చంద్రబాబు బాధితుడిని పరామర్శించి ధైర్యం చెప్పారు. అప్పలరాజు కుటుంబ పరిస్థితిపై ఆరా తీసిన ముఖ్య మంత్రికి గత టీడీపీ ప్రభుత్వంలో చేసిన సాయంతోనే కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నట్లు కుటుంబ సభ్యులు చెప్పారు. ఇందుకోసం తనకున్న మూడెకరాల వ్యవసాయ భూమి కూడా అమ్మడంతో పాటు మరికొంత అప్పులు కూడా చేశానని,తన తల్లి రమణమ్మ కిడ్నీ డొనేట్ చేయడంతో ఆమె కూడా పేషెంట్‌గానే ఉన్నారని చంద్రబాబు ముందు ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ఉండడానికి సొంత ఇల్లు లేదని బాధితుడు అప్పలరాజు చంద్ర బాబు దృష్టికి తీసుకువచ్చారు. అప్పలరాజు పరిస్థితి చూసి చలించిన ముఖ్యమంత్రి వెంటనే జిల్లా కలెక్టర్ రాం సుందర్ రెడ్డిని పిలిపించి మూడు నెలల వ్యవధిలోనే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆదేశించారు. ఇద్దరు ఆడ పిల్లలకు రెండు గదులు, తన తల్లికి మరొక గదితో మొత్తంగా ట్రిపుల్ బెడ్ రూమ్ ఇంటిని నిర్మించి ఇవ్వాలని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో అప్పలరాజుకు



120 రోజుల్లోనే 3 సెంట్ల స్థలం కూడా ప్రభుత్వమే సమకూర్చి రు. 12.50 లక్షలతో ట్రిబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇచ్చింది. శుక్రవారం రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అప్పలరాజుకు ప్రభుత్వం నిర్మించిన ట్రిబుల్ బెడ్ రూం ఇంటిని ప్రారంభించారు. ముఖ్యమంత్రి గారు మాట ఇచ్చి నాలుగు నెలల్లోనే ట్రిబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇవ్వడం మంత్రి కొండపల్లి ప్రత్యేకంగా చొరవ తీసుకోవడంతో పాటు స్వయంగా తమ గృహప్రవేశానికి రావడం తమకు జీవితాంతం భరోసా లభించినట్లైందని అప్పలరాజు కుటుంబ సభ్యులు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు తాము జీవితాంతం రుణపడి ఉంటామని అప్పల రాజు కుటుంబ సభ్యులు తెలిపారు.

# నియోజకవర్గ స్థాయిలో తొలిసారిగా ఫిర్యాదుల స్వీకరణ

## - ప్రజలకు చేరువగా ప్రభుత్వం - సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి





**రాజాం, (విజయనగరం),(రాజధాని వార్తలు):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మొట్టమొదటి సారిగా నియోజకవర్గ స్థాయిలో ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని రాజాం తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కొండ్రు మురళీమోహన్, జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు.

**90 వరకు ఫిర్యాదుల స్వీకరణ**

వివిధ శాఖలకు సంబంధించిన సుమారు 90 ఫిర్యాదులు కార్యక్రమంలో అందాయి. ముఖ్యంగా రెవెన్యూ, భూమి సమస్యలు, పింఛన్లు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని కలెక్టర్ కోరారు.

**రూ.13.54 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

కార్యక్రమంలో భాగంగా 18 మంది లబ్ధిదారులకు సుమారు 13.54 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఎమ్మెల్యే కొండ్రు మురళీ మోహన్, జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ అందజేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండ్రు మురళీ మోహన్ మాట్లాడుతూ, రాజాం నియోజకవర్గంలో ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సుమారు రెండున్నర కోట్ల రూపాయలను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సహాయం అందించడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.

**వన్ విలేజ్ - వన్ మంత్ - ఫోర్ విజిట్స్**

ప్రజా సమస్యలను గ్రామ స్థాయిలోనే గుర్తించి వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన "వన్ విలేజ్ – వన్ మంత్ – ఫోర్ విజిట్స్" కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ వివరించారు. ప్రతి గ్రామాన్ని అధికారులు నెలలో నాలుగు సార్లు సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ మాట్లాడుతూ, కార్యక్రమంలో అందిన ప్రతి ఫిర్యాదును వెంటనే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. తదుపరి వారం ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఆర్డీవో శాంతి, మున్సిపల్ కమిషనర్ ఏ. రామచంద్రరావు, రాజాం, రేగిడి ఆమదాలవలస, సంతకవిటి, వంగర మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి






**విజయనగరం, (రాజధాని వార్తలు):** నెల్లిమర్లలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం) భద్రపరిచిన గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ప్రతినెల నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్, భద్రతా ఏర్పాట్లు, గోడౌన్ తాళాలు మరియు శీల్లను తనిఖీ చేశారు. అనంతరం సంబంధిత రిజిస్టర్లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సాగర్, స్థానిక తహసీల్దార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో గిరిజన యువకుడు మృతి



**మక్కువ, (రాజధాని వార్తలు):** విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని పనసభద్ర పంచాయతీ ఎర్ర సామంత వలసలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు వేసవిలో ఈదురుగాలుల దృశ్య విద్యుత్తు సరఫరాకి అంతరాయం లేకుండా ఉండేందుకు ఎర్ర సామంత వలస 11 కెవి లైన్‌పై ఉన్న చెట్ల కొమ్మలను శుక్రవారం తొలగించడానికి విద్యుత్ శాఖ సిబ్బంది పనులను ప్రారంభించారు. అయితే విద్యుత్ శాఖ సిబ్బంది తమ విధులను నిర్వర్తించకుండా గ్రామానికి చెందిన కొంత మందితో చెట్ల కొమ్మలను తొలగింపు కార్యక్రమం చేపట్టారు. 11 కెవి విద్యుత్ లైన్‌పై ట్రీ కటింగ్ చేస్తుండగా అదే గ్రామానికి చెందిన పీడిక. నవీన్ (20) విద్యుత్ షాక్‌కి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు విద్యుత్ శాఖ చేపడుతున్న ట్రీ కటింగ్ పనులకు రోజు కూలీగా వెళ్తున్నాడు. 11 కెవి విద్యుత్ లైన్‌పై ట్రీ కటింగ్ చేపడుతున్న సమయంలో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. సమీపంలో ఉన్న 33 కెవి విద్యుత్ సరఫరా నిలపకపోవడం ప్రమాదానికి కారణమని తెలుస్తుంది. కొమ్మల కత్తిరింపులో భాగంగా ఆయిల్ పామ్ తోటల్లో పొడవాటి కొమ్మలను కత్తిరించేందుకు ఉపయోగించిన కత్తి, అదుపు తప్పి సమీపంలో ఉన్న 33 కెవి విద్యుత్ లైన్‌పై పడడంతో యువకుడు చనిపోయినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. 11 కెవి విద్యుత్ లైన్‌పై ట్రీ కటింగ్ చేసేటప్పుడు సమీపంలో గల 33 కెవి లైన్ విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయకపోవడమే యువకుడి మృతికి కారణమని స్పష్టంగా తెలుస్తుంది. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా తమ కుమారుడు మృతి చెందాడని విద్యుత్ శాఖ అధికారులు బాధ్యత వహించాలని బంధువులు కోరుతున్నారు. మృతుడికి ఇంకా వివాహం కాలేదు, తండ్రి, సోదరి, సోదరుడు ఉన్నారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కమనీయం కడు రమణీయం శ్రీ సీతారాముల కళ్యాణం

**తిరుపతి, (రాజధాని వార్తలు):** కోట మండలం గూడలి గ్రామంలోని శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు రామిరెడ్డి వేంకట రామిరెడ్డి, హైమావతమ్మ, లావణ్య, మధు కిరణ్ రెడ్డిల కుటుంబ సభ్యుల ఆర్థిక సౌజన్యంతో మాసం శ్రీవారి కళ్యాణ



మహోత్సవంలో భాగంగా వేద పండితులు పారా నందకిషోర్ శర్మ, అరసి నరేష్ శర్మలు శాస్త్రోక్తంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కళ్యాణ ఘట్టములను వివరిస్తూ విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వాచనం, కంకణ ధారణ, వస్త్ర సమర్పణం, మాంగల్య ధారణ, యజ్ఞోపవీత ధారణ, తలంబ్రాలు, మాల మార్పిడి కార్యక్రమాలను కనులవిందుగా జరిపించారు. కామిరెడ్డి సురేష్ రెడ్డి, శైలజ దంప తులు పూజాకర్తలుగా పాల్గొన్నారు. విద్వాన్ వరద వేంకట సుబ్రహ్మణ్య వినోద్ కుమార్ బృందంచే అన్నమాచార్య కీర్తనలు, లేబూరు సాయి బృందం నాదస్వర కచేరి భక్తులను అలరింపజేశాయి. విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ, స్వామివారి కళ్యాణ తలంబ్రాలను పంపిణీ చేశారు. కళ్యాణం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. కార్యక్రమంలో కోన సాయిబాబు శర్మ, శ్రీ లలితా పరమేశ్వరి ఆశ్రమం ప్రతినిధి కొడవలూరు మురళీధర కుమార్, ఆలయ నిర్వాహకులు ఆములూరు నాగార్జున, పల్లోలు బుల్లెయ్య, రాజనాల, వాసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపనకు ఎలక్ట్రిక్ స్కూటీపై ఎమ్మెల్యే కోటంరెడ్డి

## - 31వ డివిజన్ గాదం రోశయ్య నగర్లో స్థానికులతో కలిసి..





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు బాటలోని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పయనిస్తున్నారు. కోటంరెడ్డి ఒక అడుగు ముందుకేసి ఎలాంటి కాన్వాయ్ లేకుండా ఎలక్ట్రిక్ స్కూటీపై అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వెళ్లారు. శుక్ర వారం ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్ గాదం రోశయ్య నగర్‌లో స్థానిక ప్రజలతో కలసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట నగర మేయర్ దేవరకొండ సుజాత, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, బీజేపీ నాయకులు మండ్ల ఈశ్వరయ్య, జనసేన సీనియర్ నాయకులు చిట్టమూరు ప్రవీణ్ రెడ్డి, జనసేన నగర అధ్యక్షులు దుగిశెట్టి సుధీర్ బాబు, జిల్లా కార్యదర్శి గుణకల కిషోర్ ఉన్నారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నెల్లూరు రూరల్‌లో జరుగుతున్న, పూర్తైన, టెండర్లు పిలిచిన అభివృద్ధి పనుల విలువ సుమారు 700 కోట్ల రూపాయలని తెలిపారు.

ఈరోజు 17 కోట్లతో 168 అభివృద్ధి పనులకు ఎక్క డెక్కడ స్థానికులు శంకుస్థాపన చేశారని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఇంధన పొదుపు చర్యలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకుపోయి ప్రజా ఉద్యమంలా చేస్తాం అన్నారు. భారతదే శానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండాలని ప్రధానమంత్రి మోడీ సూచనలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక కార్యాచరణ రూపొం దిస్తున్నారు. ప్రజలకు చెప్పే ముందు మనం పాటించాలనే ఉద్దే శంతో ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్‌లను స్ఫూర్తిగా తీసుకొని శంకుస్థాపన కార్యక్రమానికి ఎలక్ట్రిక్ స్కూటీలో శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు, కో క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త తరలింపు వాహనాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ధర్నా




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో చెత్త తరలించే వాహనాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ డ్రైవర్లు, పారిశుద్ధ్య కార్మికులు శుక్రవారం ఉదయం వెహికల్ షెడ్డు వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నెల్లూరు నగర గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, సిఐటియు నెల్లూరు రూరల్ కార్యదర్శి కే పెంచల నరసయ్య మాట్లాడుతూ పొదుపు చర్యల పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తున్నారని, దేశభక్తి ముసు గులో అన్ని రకాల వనరులను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని విమర్శించారు. 300 కోట్ల రూపాయల విలువ చేసే నెల్లూరు ఆర్టీసీ 2 డిపోను ప్రైవేటు కంపెనీకి అమ్మేశారన్నారు. నెల్లూరు నగర పాలక సంస్థలో 150 సొంత వాహనాలు ఉన్నాయనీ, వాటికి కొద్దిపాటి మరమ్మత్తులు చేసి వాడుకోకుండా కుంటి సాకులతో మూలనబెట్టి ప్రైవేటు కాంట్రాక్టర్లకు బ్యాటరీ వాహనాలు కట్టబె పెట్టాలని చూస్తున్నారన్నారు. బ్యాటరీ వాహనాలను నడిపించే బాధ్యత కాంట్రాక్టర్లకు అప్పగించకూడదని, కార్పొరేషన్ ఆధ్వర్యంలోనే నడపాలని డిమాండ్ చేశారు. చెత్తను తరలించేందుకు కాంట్రాక్టర్లకు నెలకు కోటి రూపాయలు ఖర్చవుతుందని, బ్యాటరీ వాహనాలు వస్తే నెలకి రెండు కోట్లు చొప్పున ఖర్చవుతుంది అన్నారు. ఈ లెక్కన సంవత్సరానికి సుమారు 40 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్ల జేబులోకి వెళుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన ప్రజాధనాన్ని ప్రైవేటు ట్రాక్టర్ల పేరు, బ్యాటరీ వాహనాల పేరుతో ప్రైవేటు కంపెనీలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. నెల్లూరు నగర పాలక సంస్థ ద్వారానే వాహనాలు కొనసాగించాలని, ప్రైవేటీకరణ చర్యలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ దిశగా మంత్రి నారాయణ, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆలోచించాలని డిమాండ్ చేశారు.

# ఆగస్టు నాటికి అందుబాటులోకి ఫ్లై ఓవర్లు

## - కోటంరెడ్డితో కలిసి ఫ్లై ఓవర్లను పరిశీలించిన నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ నియోజక వర్గం కనుపర్తిపాడు, బుజబుజ నెల్లూరు హైవే జంక్షన్ వద్ద శరవేగంగా సాగుతున్న రెండు ఫ్లైఓవర్ల నిర్మాణం ఈ ఏడాది ఆగస్టు నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని బుజబుజ నెల్లూరు హైవే జంక్షన్ వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులను ఎన్.హెచ్.పి.డి., పోలీస్ అధికారులు, కాంట్రాక్టర్‌తో కలిసి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీలించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలో కనుపర్తిపాడు, బుజబుజ నెల్లూరు హైవే జంక్షన్‌ల వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులు వివిధ కారణాల వల్ల పనులు చేపట్టడంలో ఆలస్యం జరిగిందనీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫ్లై ఓవర్ పనులు శరవేగంగా సాగుతున్నాయని వేమిరెడ్డి తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ విధివిధానాల కారణంగా సామాగ్రి కొరత వల్ల ఫ్లైఓవర్ పనులు ఆలస్యం అయ్యాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక చొరవతో పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని చిల్డ్రన్స్ పార్క్ హైవే జంక్షన్ వద్ద మరొక ఫ్లైఓవర్ బ్రిడ్జి, నాలుగు పక్కల సర్వీస్ రోడ్ల నిర్మాణానికి ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయింది, అతి త్వరలో చిల్డ్రన్స్ పార్క్ హైవే జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరగనుందని వెల్లడించారు. నెల్లూరు రూరల్ నియోజక వర్గ పరిధిలో ఈ 3 ఫ్లైఓవర్లు పూర్తి అయితే వాహనదారులు, ప్రయాణికులు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారన్నారు. ఉపయోగపడతాయి. నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, జిల్లా మంత్రులు పొంగూరు నారాయణకి, ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిడిపి పార్లమెంటరీ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు బీద రవిచంద్రలకు నెల్లూరు రూరల్ ప్రజలపక్షాన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎంఎల్ఏ దంపతులు



**సూళ్లూరుపేట, (రాజధాని వార్తలు):** సూళ్లూరుపేట పట్టణం లోని ప్రభుత్వ పాఠశాల మైదానంలో శుక్రవారం సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్స్ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు నెలవల విజయశ్రీ, పార్థసారథి కొద్దిసేపు క్రికెట్ బ్యాటింగ్, బౌలింగ్ చేసి అందరి దృష్టిని ఆకట్టుకున్నారు, ఎమ్మెల్యే చేతులు మీదుగా టాస్ వేసి రెండు జట్ల మధ్య ఆటను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు ఎన్. పార్థసారధి, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుతోట రమేష్, రాష్ట్ర మత్స్య శాఖ కార్పోరేషన్ చైర్మన్ బొమ్మన్ శ్రీధర్, టీడిపి నేతలు తిరుమూరు సుధాకర్ రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యంతర బెయిల్‌కు నో

## - బండి భగీరథ్‌కు హైకోర్టులో చుక్కెదురు



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌కు హైకోర్టులో ఎలాంటి తక్షణ ఊరట లభించలేదు. మైనర్ బాలికను లైంగికంగా వేధించినట్లు పేట్‌బషీరాబాద్ పోలీసులు నమోదు చేసిన పోక్సో కేసులో అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ కల్పించడానికి హైకోర్టు నిరాకరించింది. బండి భగీరథ్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు చేస్తున్నామని, ప్రస్తుత దశలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని పేర్కొంది. ఈ నెల 21న (గురువారం) ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పు వెలువరిస్తామని తెలిపింది. కనీసం ముందస్తు బెయిల్ పిటిషన్‌లో తీర్పు ఇచ్చేవరకు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని, పోలీసులకు అన్నివిధాలా సహకరించేందుకు సిద్ధమని భగీరథ్ తరఫు సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి చేసిన విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది. ఈ దశలో ఇప్పటికిప్పుడు ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. బండి భగీరథ్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ టి.మాధవీదేవి ధర్మాసనం శుక్రవారం అర్ధరాత్రి వరకు విచారణ చేపట్టి తీర్పు రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించింది. అంతకుముందు పిటిషనర్ భగీరథ్ తరఫున సీనియర్ న్యాయవాది, వైసీపీ ఎంపీ ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు కొనసాగించారు. 'వాస్తవానికి బాలిక తల్లిదండ్రులు అన్ని రకాలుగా న్యాయసలహా తీసుకున్న తర్వాత పూర్తిస్థాయిలో న్యాయనిపుణల సలహా మేరకు పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలిస్తే అందులో పెనెట్రేటివ్ సెక్సువల్ అసాల్ట్‌కు సంబంధించిన ఘటనలు, ఆ సెక్షన్ పెట్టడానికి దారితీసిన పరిస్థితులు ఏవీ లేవు. ఆ తర్వాత దురుద్దేశంతో పోలీసులు పోక్సోలోని పెనెట్రేటివ్ సెక్సువల్ అసాల్ట్ సెక్షన్‌ను కొత్తగా చేర్చారు. వారిద్దరూ కలిసి తిరిగారు. వారు కలిసి ఉంటున్నట్లు.. రిలేషన్‌లో ఉంటున్నట్లు తల్లిదండ్రులకు తెలుసు. గతేడాది జరిగిన ఘటనలకు చాలా ఆలస్యంగా ఇప్పుడు ఫిర్యాదు చేశారు. పిటిషనర్ తండ్రి బండి సంజయ్ కేంద్ర మంత్రి కాబట్టి కేసును నీరుగాస్తున్నారంటున్నారు. అసలు రాష్ట్రంలో అధికారంలో ప్రత్యర్థి పార్టీ ఉంది. శాంతిభద్రతలు, పోలీసు రాష్ట్రానికి సంబంధించిన అంశాలు. బాలిక తండ్రి చాలా ప్రభావవంతమైన వ్యక్తి. ఆయనతో పోలీసులు కుమ్మక్కై ఉండొచ్చు. రాష్ట్రంలో అధికారంలో లేని బండి సంజయ్ ఎలా ప్రభావం చూపగలరు? మొదట బెయిల్ వచ్చే చిన్న సెక్షన్లు ఉన్న ఎఫ్ఐఆర్‌లో కావాలనే పెద్ద సెక్షన్లు చేర్చారు. ఈ పరిస్థితుల్లో పిటిషనర్ ముందస్తు బెయిల్‌కు అర్హుడు. అరెస్ట్ చేస్తే పిటిషనర్‌కు తిరిగి పూడ్చుకోలేని విధంగా నష్టం జరుగుతుంది' అని నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీసుల తరఫున స్టేట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్‌రావు వాదించారు. 'బాధితురాలు మైనర్ కాదు.. మేజర్ అన్న వాదనలో వాస్తవం లేదు. ఆమె పుట్టిన తేదీ ధ్రువీకరణ, పదో తరగతి మార్కుల మెమోను సీల్డ్ కవర్‌లో కోర్టు వారికి అందజేశాం. బాధితురాలు 2008లో పుట్టింది. ఈరోజు నాటికి ఆమె వయస్సు 17 సంవత్సరాల 3 నెలలు. దర్యాప్తు అధికారులు సమగ్ర వివరాలు సేకరించారు. బాధితురాలు స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాతే నేరంలో అసలు తీవ్రత ఎంత ఉందో తెలిసింది. అందుకే పెనెట్రేటివ్ సెక్సువల్ అసాల్ట్ సెక్షన్ చేర్చాం. ఎఫ్ఐఆర్ అనేది కేవలం ప్రాథమిక పత్రం మాత్రమే. అది ఎన్‌సైక్లోపీడియా కాదు.. దర్యాప్తులో అన్ని విషయాలు తేలుతాయి. ఇంత తీవ్రమైన కేసులో ముందస్తు బెయిల్, అరెస్ట్ నుంచి రక్షణ ఇవ్వరాదు' అని పల్లె నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. బాధితురాలి తరఫున సీనియర్ న్యాయవాది పప్పు నాగేశ్వర్‌రావు వాదిస్తూ, "బండి భగీరథ్ మరో నలుగురు అమ్మాయిలను వేధించాడు. త్వరలో వాళ్లు కూడా బయటకు వస్తారు.. కేసును తప్పుదోవ పట్టించేందుకు బండి సంజయ్ తన అధికార బలాన్ని ఉపయోగిస్తున్నారు. సంగప్ప అనే వ్యక్తి ద్వారా మధ్యవర్తిత్వం చేశారు. జనవరి 1న ఫాంహౌజ్‌లో బాధితురాలు నిద్రలేచేసరికి ఒంటిపై దుస్తులు లేవు. ఆమెకు పిటిషనర్ మద్యం తాగించాడు. పోక్సో కేసులో ఆలస్యం జరిగిందనే విషయానికి ప్రాధాన్యం లేదు. కరీంనగర్‌లో కౌంటర్ కేసు పెట్టే వరకు ఇక్కడి పోలీసులు వేచిచూశారు. ముఖ్యమంత్రి కేసును పర్యవేక్షించిన తర్వాతే పోలీసులు కదిలారు. భగీరథ్ మైనర్‌ను శారీరకంగా యూజ్ చేసుకున్నాడు. అతడిపై గతంలో రెండు ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయి. అతడేం మొదటిసారి నేరస్తుడు కాదు" అని పేర్కొన్నారు. అన్ని వర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. తీర్పును రిజర్వు చేసింది. కాగా, సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేయడంపై జస్టిస్ టి.మాధవీదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. తన భర్తకు పదవులు ఆఫర్ చేశారంటూ ఇష్టం వచ్చినట్లు రాస్తున్నారని, ఇలాంటి వాటికి తాను భయపడనని అన్నారు.

# స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డుల పురోగతిపై అధికారులకు దిశా నిర్దేశం

## - అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్





**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన 24 మండలాల స్వర్ణ గ్రామం అధికారులు మరియు 3 అర్బన్ స్వర్ణ వార్డుల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ మరియు సిటిజన్ ఈ-కేవైసీ వంటి అంశాలపై మరింత సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ప్రతిరోజూ రెండు స్వర్ణ గ్రామాలు లేదా స్వర్ణ వార్డులను శత శాతం తనిఖీ చేయాలని ఆదేశించారు. హాజరు శత శాతం ఉండాలని, రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని స్పష్టం చేశారు. గ్రామాలు, వార్డులు పరిశుభ్రంగా ఉండాలని, డబుల్ బిన్ విధానాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని కోరారు. వృధా నీరు కాలువల్లోకి వెళ్లేలా చూడాలని, అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వీసులకు సంబంధించిన రుసుములను ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఖాతాలో జమ చేయాలని, సెన్సస్ విధులు నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని తెలిపారు. విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా స్వర్ణ గ్రామం మరియు స్వర్ణ వార్డు అధికారి బి.సత్యనారాయణ, అనకాపల్లి డివిజనల్ అధికారి ఎస్. మంజులవాణి తదితరులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ టి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES


- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ఈ నెల 20న దేశవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ జయప్రదం చెయ్యండి

**- వినియోగదారులను నకిలీ ఔషధ మాఫియా నుండి కాపాడండి**

**- కృష్ణా జిల్లా ఫార్మా డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ.రవేంద్రనాథ్ రెడ్డి పిలుపు**



**విజయవాడ పశ్చిమ, (రాజధాని వార్తలు):** వినియోగదారులను నకిలీ ఔషధ మాఫియా నుండి కాపాడాలంటే ఈ నెల 20 జరిగే ఆల్ ఇండియా ఔషధ షాపుల బంద్‌ని జయప్రదం చేయాలని కృష్ణా జిల్లా ఫార్మా డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అమ్మతల్లి రవేంద్ర నాథ్ రెడ్డి జిల్లాలోని ఔషధ షాపుల యజమానులకు శనివారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను వ్యతిరేకిస్తూ బంద్‌కు పిలుపునిచ్చిన ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్స్. పిలుపుని గౌరవిస్తూ అందరూ స్వచ్ఛందంగా బంద్ పాటించాలని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో కేంద్రం ఇచ్చిన ఆదేశాలను రద్దు చేయాలని డిమాండ్.. ఆన్‌లైన్‌లో నకిలీ, ప్రమాదకర మందులు సరఫరా చేస్తున్నారని ఆరోపణలు.. ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని ఆన్‌లైన్ సేవలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని డిమాండ్‌లతో ఈ బంద్ జరుగనుంది. మూత పడనున్న 12.40 లక్షలకు పైగా మెడికల్ షాపులను వాటిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కోట్లాది మంది ప్రజల జీవనోపాధి కోల్పోకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపై వుందని రవేంద్రనాథ్ రెడ్డి తెలిపారు.

# రామ్మోహన్ సతీమణి ప్రమీల కన్నుమూత




**గుంటూరు, (రాజధాని వార్తలు):** హెల్ప్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి, భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత, జర్నలిస్టు నిమ్మరాజు రామ్మోహన్ సతీమణి ప్రమీల (64) గుండెపోటుతో గురువారం రాత్రి ఒంగోలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మృతి చెందారు. ఆమెకు భర్త, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. చలపతిరావు (సీనియర్ జర్నలిస్ట్), బాలసుబ్రహ్మణ్యం (సచివాలయం ప్లానింగ్ విభాగం) ఎన్ జి బి ఎం కృష్ణ (పవర్ గ్రిడ్) రామ్మోహన్ సోదరులు. ప్రమీల మహోన్నత ఆత్మకు సద్గతులు కలగాలని కోరుకుంటూ, ఆమె లేని తీరనిలోటును భరించే శక్తిని, ధైర్యాన్ని తమ అన్నయ్యకు, కుటుంబ సభ్యులందరికి ప్రసాదించాలని ఆ భగవంతున్ని వీరు ప్రార్థించారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం : అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్








**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** అనకాపల్లి జిల్లాలోని ప్రజలకు మెరు గైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని వైద్యా ధికారులను అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మం దిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సెకండరీ హెల్త్ డైరెక్టరేట్ విభాగాలు, పీహెచ్సి, సిహెచ్సి వైద్యులతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమా వేశంలో KPI (Key Performance Indicators) ఆధారంగా ఆరోగ్య సేవల పురోగతిని సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ హైమావతి జిల్లాలోని వైద్య సేవల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఒక్కరికీ అభా ఐడీల జనరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. గర్భిణీ స్త్రీల నమోదు, సాధారణ ప్రసవాల ప్రోత్సాహం మరియు సిజేరియన్ సెక్షన్ల నియంత్రణపై దృష్టి సారించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని ఆదేశించారు. జిల్లాలో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల నమోదు 100% పూర్తి కావాలని, ఇందులో ఎటువంటి జాప్యం ఉండకూడదని అధికారులను ఆదేశించారు. అనీమియా (రక్తహీనత) నివారణ, ఇతర జాతీయ ఆరోగ్య పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవం తంగా అమలు చేయాలని ఆదేశించారు. హెచ్‌పివి వ్యాధి నిరోధక టీకాలను 14 ఏళ్లు నిండిన బాలికలకు అందించడం మరియు ఇతర వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలను అమలు చేయాలని చెప్పారు. లింగ నిష్పత్తి మెరుగుదల, రక్తహీనత నివారణ, శిశు మరణాల రేటు తగ్గింపు, మలేరియా వంటి వ్యాధుల పట్ల అప్రమత్తత వహించాలని అన్నారు. ఎఫ్ఆర్ఎస్ ద్వారా ముఖ ఆధారిత హాజరు నమోదును తప్పనిసరి చేయాలని హెచ్చరించారు. ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా వడదెబ్బ బాధితుల కోసం ముందస్తు చర్యలు చేపట్టాలని, ఉపాధి హామీ పనుల వద్ద మెడికల్ టీమ్స్‌ను అందుబాటులో ఉంచాలని సూచించారు. పీహెచ్సీ, సిహెచ్సి ఏరియా ఆసుపత్రుల్లో ప్రత్యేక బెడ్లను కేటాయించి, మరణాల రేటును సున్నాకు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చోడవరం, రావికమతం, మునగపాక, ఎల్.వి. పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. వైద్యాధికారులు మరియు సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ప్రజలకు ఉచితంగా మరియు సక్రమంగా మందులు పంపిణీ చేస్తూ, రోగుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించి వారి నమ్మకాన్ని పొందాలని సూచించారు. సెకండరీ హెల్త్ విభాగంలో ప్రసవాల సంఖ్యను పెంచాలని మరియు అనవసర రిఫరల్స్ తగ్గించి, అత్యవసరమైతేనే పై ఆసుపత్రులకు పంపేలా నిబంధనలు పాటించాలని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు మెరుగైన చికిత్స అందేలా చూడాలన్నారు. అనకాపల్లి జిల్లాను వైద్య ఆరోగ్య రంగంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హైమావతి, డిసిహెచ్ఎస్ శ్రీనివాసరావు, సెకండరీ హెల్త్ డైరెక్టరేట్ విభాగాలు, పీహెచ్సి, సిహెచ్సి వైద్యులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan